TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 23 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . మంగళవారం 09 డిసెంబర్ 2025 వెల 4:00



"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



## తెలంగాణ రైజింగ్ నిరంతర ప్రక్రియ,

# అన్ స్టాపబుల్ - రేవంత్..!!

**హైదరాబాద్, డిసెంబర్ 08 (నిజాయితీ) :**
వచ్చే పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ చెప్పారు. తెలంగాణ లో అపారమైన అవకాశాలు ఉన్నాయని.. మంచి సానుకూల వాతావరణం ఉందని చెప్పుకొచ్చారు. 2047 నాటికి భారతదేశ %+ఙూ%లో 10% వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యంగా రేవంత్ వెల్లడించారు. తెలంగాణ రైజింగ్ నిరంతర ప్రక్రియగా వివరించారు.
తెలంగాణ రైజింగ్' పేరిట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్లోబల్ సమిట్ 2025 లో రేవంత్ కీలక ప్రసంగం చసారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలిపారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామని అన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేది తమ ఆశయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని లక్ష్యంగా పెట్టుకున్నదని గుర్తు చేశారు.జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతం ఉండాలనేది తమ ఆశయమని చెప్పారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు ఆహ్వానిస్తున్నామని, లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం తమకుందని, అందరి సహకారంతో తాము లక్ష్యాన్ని అందుకుంటామని వివరించారు.




## ఆవిష్కరణల్లో తెలంగాణ రైజింగ్,

# భవిష్యత్ కు కీలకం..!!

**హైదరాబాద్, డిసెంబర్ 08 (నిజాయితి) :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్లోబల్ సమిట్ 2025 ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభిం చారు. ఫ్యూచర్ సిటీలో వంద ఎకరాల విస్తీర్ణంలో ఈ సదస్సు జరుగుతోంది. సోమ, మంగళవారాల్లో ఇది కొనసాగనుంది. 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు.వికసిత్ భారత్ దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోందని గవర్నర్ తెలిపారు. నిర్ణీత లక్ష్యాలు నిర్దేశించుకుని తెలంగాణ ముందుకెళ్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభోపన్యాసంలో పలు అంశాల ను ప్రస్తావించారు. 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది లక్ష్యమన్న గవర్నర్, మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చామని గుర్తు చేశారు. తమది స్థిరమైన, పారదర్శకమైన ప్రభుత్వమని పేర్కొన్నారు. ఆవిష్కరణల్లో తెలంగాణ అన్ని రాష్ట్రాల కంటే ముందుందని తెలిపారు. విమానాశ్ర యాలు, రైల్వేలు, రోడ్ల విస్తరణ దిశగా చర్యలు చేపట్టామని వివరించారు. సినీ, పారిశ్రామిక, సామాజిక ప్రముఖులు ఈ సదస్సుకు హాజరయ్యారు.హీరో నాగార్జున తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. 50 ఏళ్లుగా హైదరాబాద్‌లో ఉంటున్నామని.. ఇక్కడ వాతావరణం బాగుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో అన్నపూర్ణ స్టూడియో ఉందని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీలో మరో స్టూడియో నిర్మాణానికి బాలీవుడ్ ప్రముఖులు కలిసి ముందుకు రావడం మంచి పరిణామమని చెప్పుకొచ్చారు.
అందరూ కలిసి వస్తే ప్రపంచ వ్యాప్త ఫెసిలిటీస్‌తో పెద్ద నిర్మాణం చేయవచ్చని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న ఫ్యూచర్ సిటీ ఆలోచన బాగుందని నటుడు నాగార్జున ప్రశంసించారు. సమ్మిట్ వేదిక దగ్గర స్టాళ్లను సీఎం రేవంత్ పరిశీలించారు . నోబెల్ గ్రహీతలు బెనర్జీ, కైలాశ్ ప్రసంగించారు. 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. పెట్టుబడులు, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఈ సదస్సు జరుగుతోంది.




## పది పరీక్షల షెడ్యూల్ ఎప్పుడు



హైదరాబాద్ : పదో తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదలలో సర్కార్ అంతులేని నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నది. ఈ షెడ్యూల్‌ను ఖరారు చేయడంలో తీవ్ర జాప్యాన్ని ప్రదర్శిస్తున్నది. ఈ షెడ్యూల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తెలుపలేదు. దీంతో ఇంకా షెడ్యూల్ విడుదలకాలేదని తెలుస్తున్నది. మార్చి మూడో వారంలో పదోతరగతి పరీక్షలు నిర్వహించేలా విద్యాశాఖ అధికారులు షెడ్యూ ల్ రూపొందించారు. రెండు రకాల షెడ్యూల్స్ రూపొందించి విద్యాశాఖకు పంపించారు. సంబంధించిన ఫైల్ సీఎంవోకు చేరింది. ఈ ఫైల్‌కు ఇంకా సీఎం ఆమోదం తెలుపలేదు. ఈ షెడ్యూల్‌కు 'సీఎం ఆమోదం తెలిపేదెన్నడు. షెడ్యూల్ విడుదలయ్యేదెన్నడు' అన్నట్టుగా పరిస్థితి తయారయ్యింది. సమ్మిట్, ప్రజాపాలన సంబురాల్లో బిజీగా ఉన్న సీఎం ఈ విషయంపై దృష్టిపెట్టలేదు. దీంతో పరీక్షల షెడ్యూల్ మరింత ఆలస్యమయ్యే అవకాశాలు ఉన్నాయి.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పటిష్ఠ బందోబస్తూ ఏర్పాటు చేయాలి


### గ్రామపంచాయతీ ఎన్నికలను నిస్పక్షపాతంగా, ప్రశాంతంగా నిర్వహించాలి


### జోగులాంబ జోన్ డిఐజి ఎల్ ఎస్, చౌహాన్

**వనపర్తి, డిసెంబర్ 08 ( నిజాయితీ ) :** గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా ప్రతి ఒక్కరు పనిచేయాలని జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్ ఎస్, చౌహాన్ అన్నారు. మూడు విడుతలుగా జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా సోమవారం వనపర్తి జిల్లాఎస్పీ, ఏ ఆర్ అదనపు ఎస్పీ, డిఎస్పీలు, సీఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లలతో జోగులంబ జోన్ డిఐజి కార్యాలయంలో డీఐజీ ఎల్ ఎస్, చౌహాన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిఐజి మాట్లాడుతూ... ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో, నిష్పక్షపాతంగా ఎన్నికల నియమాలని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా సరిహద్దుతో ఉన్న నేపథ్యంలో అక్రమ రవాణా జరగకుండా చెక్పోస్ట్ ద్వారా అడ్డుకోవాలని తెలిపారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల నందు ఎక్కువ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల విధులలో సాయిద సిబ్బందిని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలలో సమస్యలను సృష్టించే వారిని బైండోవర్ చేస్తూ ఉండాలన్నారు. ప్రజలలో నమ్మకం పెంచేందుకు మరియు ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలలో ధైర్యం నింపాలన్నారు. సున్నితమైన ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలలో పోలీసులు పట్ల నమ్మకం పెంచాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించాలని . ఎన్నికలు పూర్తయిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీలు జరగకుండా పర్యవేక్షించాలి అన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాలను సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. విడిసి ఆగడాలను అరికట్టాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా రూట్ మొబైల్ లను ఏర్పాటు చేయాలన్నారు. సరిహద్దు చెక్‌పోస్ట్ లను ఏర్పాటు చేసి, మద్యం అక్రమ రవాణాలను అడ్డుకోవాలన్నారు. గ్రామాలలో ఎన్నికలు నిర్వహించకుండా వేలం పాటలు వేసే వారిపై చర్యలు చేపట్టాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో ఎక్కువ సిబ్బందిని కేటాయించాలని తెలిపారు. ఎన్నికలలో ఇబ్బందులు కలిగించే వారిని బైండోవర్ చేస్తూ కట్టడి చేయాలన్నారు. సెల్‌ఫోన్ నెట్వర్క్ లేని సందర్భంలో విహెచ్ఎఫ్ సెట్ ద్వారా కమ్యూనికేషన్ వ్యవస్థను నిర్మించాలని తెలిపారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా ఎస్పీ, సునిత రెడ్డి , ఏ ఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వర రావు, డిసిఆర్బి డిఎస్పి, బాలాజీ నాయక్ వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరుసీఐ, శివకుమార్ జిల్లా పోలీసు అధికారులు సిఐలు పాల్గొన్నారు.




## గ్లోబల్ సమ్మిట్ లో పర్యాటక శాఖ స్టాల్ ను ప్రారంభించిన మంత్రి జూపల్లి




**హైదరాబాద్, డిసెంబర్ 08 ( నిజాయితి ) :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్ ను సోమవారం పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. తెలంగాణ పర్యాటకాన్ని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యమని ఆయన అన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో తెలంగాణ పర్యాటక రంగాన్ని సరికొత్తగా ప్రపంచానికి పరిచయం చేస్తామని వారు వెల్లడించారు. అంతర్జాతీయ ప్రతినిధులను ఆకర్శించేలా తెలంగాణ పర్యాటక అందాలు, చారిత్రక ప్రదేశాల ఛాయచిత్రాలను డిజిటల్ స్క్రీన్ లో (కాగితపు రహిత- పేపర్ లెస్) పర్యాటక శాఖ ప్రదర్శించింది. రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఏయే పర్యాటక ప్రాంతాలున్నాయో తెలుసుకునేలా టచ్ కియోస్క్‌ను ఏర్పాటు చేశారు. తెలంగాణ పర్యాటక ప్రాంతాలకు సంబంధించిన మీ జ్ఞానాన్ని పరీక్షించుకోండి. అద్భుతమైన బహుమతులను గెలుచుకోండి! అని చెప్పారు. నూతన పర్యాటక విధానం 2025-2030తో పునరుత్తేజం వచ్చింది.. నూతన పర్యాటక పాలసీపై ఇన్వెస్టర్స్ ఆసక్తి చూపుతున్నారు, త్వరలోనే పర్యాటక రంగం మరింత పురోభివృద్ధి సాధిస్తుందని భావిస్తున్నామని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ క్రాంతి వల్లూరు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరంపై చర్చ ఎందుకు?

## - ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 08 (నిజాయితి) :**
వందేమాతర గీతం దేశంలోని ప్రతి భాగంలోనూ సజీవంగా ఉంది కాబట్టి దీనిపై చర్చ అవసరం లేదని ప్రియాంక తెలిపారు. వందేమాతరంపై పార్లమెంట్ లో అసలు చర్చ ఎందుకు జరగాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఇవాళ ప్రశ్నించారు. వందేమాతర గీతంపై అసలు వివాదమే లేనప్పుడు కేవలం బెంగాల్ ఎన్నికల కోసమే ప్రధాని మోడీ ఈ చర్చ పెట్టాలని ఆమె ఆరోపించారు. తద్వారా అసలు సమస్యల నుంచి దేశం దృష్టి మళ్లిస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, బీజేపీ నేతలపై ప్రియాంక ఘాటు వ్యాఖ్యలు చేశారు.ప్రధాని మోడీ వందేమాతరంపై చర్చలో తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూను ఎందుకు టార్గెట్ చేసుకుంటున్నారని ప్రియాంక ప్రశ్నించారు. బీజేపీ, ఆరెస్సెస్ కు జరిగిన అవమానాలపై ప్రశ్నిస్తున్న నేతలు. .. నెహ్రూకు జరిగిన అవమానాలన్నీ కూడా ఓ లిస్ట్ తయారు చేసి, దానిపై చర్చకు సమయాన్ని కేటాయించి, ఈ అధ్యాయాన్ని ముగించాలని సూచించారు. ప్రజలు మనల్ని ఎన్నుకున్న పని కోసం పార్లమెంటు విలువైన సమయాన్ని ఉపయోగిద్దామని పిలుపునిచ్చారు.వందేమాతర గీతం దేశంలోని ప్రతి భాగంలోనూ సజీవంగా ఉంది కాబట్టి దీనిపై చర్చ అవసరం లేదని ప్రియాంక తెలిపారు. బెంగాల్ ఎన్నికలు త్వరలో వస్తున్నాయి కాబట్టి ప్రభుత్వం వందేమాతరంపై చర్చ కోరుతోందన్నారు. ప్రభుత్వం వర్తమానం, భవిష్యత్తును చూడాలనుకోవడం లేదు కాబట్టే గతాన్ని తవ్వుకుంటూ కూర్చోవాలని కోరుకుంటోందన్నారు. వందేమాతరం కుదింపుపై మోడీ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. నెహ్రూ వందేమాతరం వివాదాన్ని మతతత్వ శక్తులు సృష్టించినదని చెప్పినట్లు గుర్తుచేసారు. ఇందుకు ఆధారంగా నెహ్రూ-బోస్ మధ్య లేఖలు, నెహ్రూ-రవీంద్రనాథ్ ఠాగూర్ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను తీసుకొచ్చి చదివారు.
వందేమాతరాన్ని జాతీయ గీతంగా ఎంపిక చేయడానికి దారితీసిన సంఘటనల క్రమాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యమని ప్రియాంక తెలిపారు. ఠాగూర్ రాసిన ఓ లేఖ నుండి ఒక భాగం చదువుతూ..ఎల్లప్పుడూ పాడే రెండు పద్యాలు చాలా ముఖ్యమైనవని, వాటిని మిగిలిన కవిత నుండి, పుస్తకంలోని భాగాల నుండి వేరు చేయడంలో తనకు ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారని తెలిపారు. బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ కూడా దీన్ని అంగీకరించిందని ప్రియాంక తెలిపారు. వారి కంటే ఇప్పుడు దీనిపై ప్రశ్నలు లేవనెత్తుతున్న బీజేపీ నేతలు, ప్రధాని గొప్ప వాళ్లని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు.



మంగళవారం,
డిసెంబర్ 09, 2025

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# నడిగడ్డలో ఘనంగా ఎన్నికల ప్రచారం



**తెల్కపల్లి, డిసెంబర్ 08 (నిజాయితీ) :** తెల్కపల్లి మండల పరిధిలోని నడిగడ్డ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సోమవారం ఉదయం స్థానిక శాసనసభ్యులు డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలు బాణాసంచా, డప్పు చప్పుళ్ళతో పెద్ద ఎత్తున ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలకడం జరిగింది. గ్రామాలలో ఇందిరమ్మ రాజ్యం రావాలన్నా, గ్రామాలలో అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క ఇంటికి చేరాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించుకోవాలని అందులో భాగంగా నడిగడ్డ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వంజ విజయలక్ష్మి ప్రభాకర్ రెడ్డి మరియు వార్డు సభ్యులను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను ఆయన కోరడం జరిగింది. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టిన గౌరారం గ్రామ ప్రజలు





**తెల్కపల్లి, డిసెంబర్ 08 (నిజాయితీ) :** గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ ఆదివారం తెల్కపల్లి మండలం గౌరారం గ్రామానికి వచ్చిన స్థానిక నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డికి గ్రామ ప్రజలు డప్పు చప్పుళ్ళతో అత్యంత కోలాహలంగా ఘనస్వాగతం పలికారు. ప్రజా పాలన సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికి చేర్చిన కాంగ్రేస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి కృతజ్ఞతలు తెలుపుకుందాం ఈ సందర్భంగా మ్మెల్యే కాంగ్రెస్ పార్టీ గ్రామాలలో చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క లబ్ధిదారుడికి, ప్రతి ఇంటికి చేర్చేందుకు అహర్నిశలు నిష్టతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించుకోవాలని, అందులో భాగంగా గౌరారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బిరుదు మల్లీశ్వరీ రఘు మరియు వార్డు సభ్యులను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామాల అభివృద్ధికి తాను ఎల్లవేళలా కట్టుబడి ఉంటానని, ఎవ్వరికి ఎలాంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి వెంట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మయమైన తెలకపల్లి మండల కేంద్రం

**తెల్కపల్లి, డిసెంబర్ 08 (నిజాయితీ) :** రోజురోజుకూ పెరుగుతున్న చేరికలతో, కదులుతున్న ప్రజలతో అంతకంతకూ కాంగ్రెస్ బలం పుంజుకుని పూర్తిగా తెల్కపల్లి పట్టణం కాంగ్రెస్ మయమైంది. సోమవారం తెలకపల్లి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొమ్ము శేఖర్ తరపున ప్రచారం చేయడానికి వచ్చిన నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డికి బాణాసంచా, డప్పు దరువులతో పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలకపల్లి మండల కేంద్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నానని, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణం, మండల కేంద్రానికి అనుసంధానంగా కొత్త బీటీ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, తెలకపల్లి మార్కెట్ యార్డ్ కు స్వయం ప్రతిపత్తి కల్పించి నూతన మార్కెట్ యార్డ్ ఏర్పాటు దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, కొత్త షాపింగ్ కాంప్లెక్స్ కూడా నిర్మించబోతున్నామని, జనాల అవసరాలకు అనుగుణంగా నూతన తహసీల్దార్ భవనం నిర్మించబోతు న్నామని ఆయన జనాలను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. రాబోయే కాలంలో నాగర్ కర్నూల్ పట్టణానికి సమాంతరంగా తెలకపల్లి పట్టణాన్ని కూడా అభివృద్ధి చేయబోతున్నామని ఆ బాధ్యతను తాను తీసుకున్నానని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని మరియు ప్రతి సంక్షేమ పథకం నిష్పక్షపాతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొమ్ము శేఖర్‌ని మరియు వార్డు సభ్యులను భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా ఎమ్మెల్యే గారు ప్రజలను కోరడం జరిగింది. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.





# ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్

**గద్వాల డిసెంబర్ 08 (నిజాయితీ) :**



జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సోమవారం సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖీలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి, భద్రత కొరకు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల ఆర్ సి ఓ ను సస్పెండ్ చేయాలి : ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు




**జడ్చర్ల డిసెంబర్ 08 (నిజాయితీ) :** క్షేత్ర స్థాయిలో ఆర్ సి ఓ పర్యవేక్షణ లేనందు వల్లనే జడ్చర్ల మండలంలోని కోడుగల్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినీ పై ఒక సంవత్సరం నుంచి మహిళ వైస్ ప్రిన్సిపాల్ లైంగిక వేధింపులకు గురిచేసినా ఆర్ సి ఓ గుర్తించకపోవడం ఏమిటని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు ప్రశ్నించారు. ఈ విషమై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. దీనికి బాధ్యత వహిస్తూ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ తో సహా ట్రైబల్ వెల్ఫేర్ ఆర్సివో ని కూడా వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల కోసం ఇంటిగ్రేట్ గురుకులాలు ఏర్పాటు చేస్తున్నామని ఒకపక్క ముఖ్యమంత్రి చెబుతున్నా, క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేక చాలా గురుకులలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్ లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు ఆర్సిఓలకు ఫోన్లు చేసినా చాలా వరకు ఎత్తడం లేదు, నాయకులు ప్రశ్నిస్తే స్టేట్ ఆఫీస్‌కి వచ్చాము, మీటింగ్‌లో ఉన్నాము అని సమాధానం చెబుతున్నారు. పేద విద్యార్థుల కోసం గురుకులాలు ఏర్పాటు చేసిన, ప్రతి విద్యార్థి పై ప్రభుత్వం లక్షల్లో ఖర్చు చేసిన మెనూ ప్రకారం భోజనం అందించకుండా ఆయా గురుకులాల పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్ లు,ఆర్సిఓ లు కుమ్మక్కై ఇష్ట రీతిగా వ్యవహరించి సరైన భోజనం విద్యార్థులకు అందించడం లేదన్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఆర్ సి ఓ లు, జిల్లా అధికారులు ప్రతిరోజు ఒక గురుకుల పాఠశాల, కళాశాలలను సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వెంటనే పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, మహేష్ , శేఖర్, మన్సూర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు



**తెల్కపల్లి డిసెంబర్ 08 (నిజాయితీ) :** ఆదివారం మధ్యాహ్నం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి సమక్షంలో తెల్కపల్లి మండల కేంద్రంలోని టిఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు రెడ్డపాకుల బాబు, రెడ్డపాకుల ఆలీబాబు, రెడ్డపాకుల దేవయ్య ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. ప్రభుత్వం చేసే అభివృద్ధికి ఆకర్షితులై పార్టీ మారామని వారు ఎమ్మెల్యేతో తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భలుస శ్రీరాములు, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుఖ జీవన్ రెడ్డి, తెలకపల్లి సర్పంచ్ అభ్యర్థి కొమ్ము చంద్రశేఖర్, సింగిల్ విండో వైస్ చైర్మన్, తెలకపల్లి టౌన్ ప్రెసిడెంట్ వారణాసి శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మల్లేష్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ బొమ్మసాని రాముడు, కొమ్ము అనిల్ కుమార్, మామిళ్ళపల్లి రాజు, కిరణ్, వినయ్, మైనార్టీ నాయకులు నిసార్, జిలాని, మక్సుద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి గ్రామాలలో మంచి ఆదరణ

**తెల్కపల్లి డిసెంబర్ 08 (నిజాయితీ) :** సోమవారం ఉదయం తెలకపల్లి మండలం పరిధిలోని గోలగుండం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అభ్యర్థి కేసాని నరేందర్ రావు తరపున ప్రచారం నిర్వహించడానికి వచ్చిన స్థానిక శాసనసభ్యులు డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డికి గ్రామ ప్రజలు బాణాసంచా, డప్పు దరువులతో పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలకడం జరిగింది. గోలగుండం గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూసే బాధ్యత తనదేనని, అందుకుగాను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మరియు వార్డు సభ్యులను మంచి మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే గ్రామ ప్రజలను కోరడం జరిగింది. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.





# ఆత్మహత్యా యత్నానికి దారితీసిన అగ్రకుల ఆహంభావం

## యల్లందొడ్డి సర్పంచ్ అభ్యర్థి కొడుకు ఆత్మహత్యా యత్నం

## పరిస్థితి విషమం - గ్రామంలో ఉద్రిక్తత

**గట్టు, డిసెంబర్ 08 (నిజాయితీ) :** అగ్రకుల ఆహంభావం కారణంగా ప్రజాస్వామిక వ్యవస్థలో ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడే సంఘటనలు తరచుగా చోటు చేసుకుంటున్నాయి. అందకు ప్రత్యక్ష నిదర్శనమేగట్టు మండలం యల్లందొడ్డి గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే గట్టు మండలం యల్లందొడ్డి గ్రామంలో



నడిగడ్డ హక్కుల పోరాట సమితి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి శివన్న కొడుకైన అంజిని పట్టుకుని మీకు తినడానికే డబ్బులు లేవు, జనాలను ఏముద్దరిస్తర్రా.. అని హేళన చేస్తూ ప్రత్యర్థుల పార్టీల నాయకులు అవమాన పరచడంతో బరించలేక అంజి తీవ్ర మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేశాడు. పరి

# పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**-- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, డిసెంబర్ 08 ( నిజాయితీ ) :**
గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత మండలాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సోమవారం పెద్దమందడి, ఖిల్లా గణపురం మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాల్ని సందర్శించారు. పోలింగ్ కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలు, సిబ్బంది విధుల నిర్వహణను, పోలింగ్ సరళిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల పోలింగ్ పూర్తిగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం



ఉండకూడదని, ప్రతి ఓటు ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకమని కలెక్టర్ సూచించారు. ఫారం 14 దరఖాస్తు చేసుకున్న వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా సిబ్బంది సహకరించాలని సూచించారు. ఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీ, (వోటర్ ఐడీ) లేదా మరో గుర్తింపు కార్డు జిరాక్స్ తనిఖీ చేయాలన్నారు. ఓటు వేసిన వారిని ఓటర్ లిస్ట్‌లో నమోదు చేయాలని సూచించారు. అంతేకాక, పోలింగ్ సమయంలో ఎటువంటి లోపాలు లేదా ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని, నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆయన ఉద్యోగులను ఆదేశించారు. ఓటు వేయడానికి వచ్చిన వారితో మాట్లాడుతూ ఎన్నికల్లో పాల్గొని, సిబ్బంది ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పెద్దమందడి తహసిల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో పరిణత, ఘనపురం తహసిల్దార్ సుగుణ, ఎంపీడీవో విజయసింహారెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# అవినీతిపై సంధించిన అస్త్రం స.హ.చట్టం

**- వావిలాల రాజశేఖర శర్మ,స.హ చట్ట ఉద్యమ కారుడు**

**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 08 ( నిజాయితి ) :**
సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో పాశుపతాస్త్రమని, ఈ ఆయుధంతో అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలని సమాచార హక్కు చట్టం ఉద్యమకారుడు వావిలాల రాజశేఖర్ శర్మ సోమవారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు లంచాలు అడిగితే ఇవ్వవద్దు అని సమాచార దరఖాస్తులు చేసి తమ పనులు చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఈ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ సమాచారాన్ని సేకరించి ప్రభుత్వ పథకాలలో వచ్చే నిధులు, ఖర్చులు వంటి వివరాలు



తెలుసుకోవచ్చని ప్రభుత్వం లోని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల్లోని ప్రతి సమాచారాన్ని సేకరించి నిధుల దుర్వినియోగాన్ని అరికట్టవచ్చని తెలిపారు. చట్టం వచ్చినప్పటి నుండి అనేక కుంభకోణాలు వెలుగుచూశాయని, ప్రతి పౌరుడు ఈ చట్టాన్ని వినియోగించుకోవాలన్నారు. జిల్లాలోని సహ దరఖాస్తుదారులకు అధికారులు వెంటనే స్పందించి అడిగిన సమాచారాన్ని, తమ వద్ద ఉన్న సమాచారాన్ని సకాలంలో ఇచ్చి అవినీతి రహిత సమాజానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు కనిపించే విధంగా ఆ కార్యాలయంలో పనిచేసే అధికారుల జీత భత్యాలకు, జమ,ఖర్చుల కు స0బ0ధి0చిన సెక్షన్ (4)1బి దస్త్రాలను సక్రమంగా నిర్వహించడం లేదని ఆయన విచారం వెలిబుచ్చారు.

# పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు ప్రక్రియ పూరి

**- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**

**గద్వాల, డిసెంబర్ 08 ( నిజాయితీ ) :**
2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల మూడవ విడత పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. సోమవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ తో కలిసి మూడవ విడత పోలింగ్ సిబ్బందికి రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలోని ఇటిక్యాల, ఎర్రవల్లి, అలంపూర్, మనోపాడు,ఉండవెల్లి (5) మండలాల్లో నిర్వహించనున్న రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో మొత్తం 700 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వీటిలో విధులు నిర్వర్తించడానికి పీఓలు 700,ఓపీఓలు 859 సిబ్బంది మొత్తం 1,559 మందిని రెండవ




ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఒక్కో మండలానికి సంబంధించిన గ్రామపంచాయతీలలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల కోసం అవసరమైన పోలింగ్ అధికారులను ర్యాండమైజేషన్ విధానంలో కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్ఐసి సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే ప్రతి సిబ్బందికీ శిక్షణను అత్యంత పక్కాగా, నిబంధనలకు అనుగుణంగా అందించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో గ్రామస్థాయి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీకాంత్, ఈడియం శివ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ నాయకులకు ఓటు వేసి గెలిపించండి

**గద్వాల, డిసెంబర్ 08 ( నిజాయితి ) :**
జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ వార్డ్ మెంబర్లుగా పోటీ చేసిన సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఈరోజు ప్రెస్ మీట్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు మాట్లాడుతూ నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడే సిపిఐ నాయకులకు సర్పంచ్, వార్డ్ మెంబర్లు గా అవకాశం ఇవ్వాలని అన్నారు. గతంలో పాలించిన పాలకులు చాలా గ్రామంలో ఎలాంటి సమస్యలు పరిష్కారం చేయకుండా వారు మాత్రమే లబ్ధి పొందారని, దీనివలన గ్రామాలు అభివృద్ధి జరగలేదని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టి కి తీసుకొని వెళ్లి,ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే సిపిఐ నాయకులకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, ప్రజా శ్రేయస్సు, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తారని గ్రామస్తులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్థానిక సమస్యలపై నిరంతరం శ్రమిస్తూ, పోరాటం చేస్తు, గ్రామ




అభివృద్ధి లక్ష్యంగా తీర్చిదిద్దుతారని తెలిపారు. ఓటు అనే ఆయుధాన్ని గ్రామ అభివృద్ధి కోసం ఉపయోగించి,గ్రామ సమస్యల పరిష్కారమయ్యే దిశగా ముందుకు వెళ్లాలని, మద్యం డబ్బులు విచ్చలవిడిగా పంపిణీ చేస్తున్న ప్రధాన పార్టీల మద్దతుదారులకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారమే అజెండగా నిరంతరము ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్న సిపిఐ పార్టీ సర్పంచ్ వార్డు మెంబర్లకు మద్దతుగా నిలవాలని, పెత్తందారులు ధనవంతులు అనుకూలంగా మారుస్తున్న ఎన్నికలు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు అండగా నిలవాలని తద్వార సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా గ్రామ ప్రజా పాలన సాఫీగా సాగుతుందని తెలిపారు. ఒక్కసారి తాము బలపరిచిన సిపిఐ అభ్యర్థులకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న, సిపిఐ గద్వాల మండల సహాయ కార్యదర్శి వెంకటేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్, నరేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు









**హన్వాడ, డిసెంబర్ 08 ( నిజాయితి ) :**
మహబూబ్ నగర్ నియోజకవర్గం హన్వాడ మండలం పరిధిలోని నాగినోనిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పల్లె బుచ్చయ్య, పర్పల్లి శ్రీను,అర్స గోపాల్,పల్లె బాచ్చయ్య, అర్స ఆంజనేయులు, ఎం. యాదయ్య, పల్లె కేశవులు, జె. బచ్చప్ప, ఎం. గంగపూరి, ఎం. కృష్ణయ్య, కుప్పగిరి చిన్న చెన్నయ్య, సోమవారం మాహబూబ్ నగర్ జిల్లా సీనియర్ నాయకులు మరేపల్లి సురేందర్ రెడ్డి, మూఢ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మరియు డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి ల సమక్షంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించినారు ఈ కార్యక్రమంలో హన్వాడ మండల అధ్యక్షుడు వి. మహేందర్, గ్రామ అధ్యక్షుడు నర్సింహులు, పర్పల్లి మోహన్, అక్కపల్లి మోహన్, బీసీ సెల్ సత్యం, మరియు గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల శిక్షణ తరగతులకు హాజరుకాని సిబ్బందికి.. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ షోకాజ్ నోటీసులు



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 8 (నిజాయితి) :**
శిక్షణా తరగతులకు గైర్హాజరైన సిబ్బందికి షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బాధావత్ సంతోష్ సోమవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన మొదటి విడత, రెండవ దశ శిక్షణ తరగతులకు గైర్హాజరైన సిబ్బందికి నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చర్యలు చేపట్టారు. పీఓ, ఏపీఓ, ఓపీఓ లుగా ఎన్నికల విధుల నిర్వహణకు ఆర్డర్ కాపీలు తీసుకున్న 206 మంది వివిధ శాఖలకు చెందిన పోలింగ్ సిబ్బంది శిక్షణ తరగతులకు హాజరుకాలేదు. దీనిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తర్వులను అతిక్రమించినందుకు వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకునేందుకు పూనుకున్నారు. వారికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. షోకాజ్ నోటీస్ అందుకున్న సిబ్బంది 24 గంటల్లోపు సరైన కారణాలతో వివరణ సమర్పించాలని, లేనిపక్షంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 లోని విభాగం 224 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవ సంతోష్ ఈ పత్రిక ప్రకటనలో వెల్లడించారు.

# నిమ్స్‌లో నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన నర్సింగ్ సిబ్బంది

**ఖైరతాబాద్, డిసెంబర్ 8 :** నిమ్స్‌లో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో తమ సమస్యలను పరిష్కరించడం లేదంటూ నర్సింగ్ ఉద్యోగులు ఆందోళన బాటపట్టారు. యాజమాన్యం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సోమవారం నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. నిమ్స్ నర్సెస్ యూనియన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్. ఆశాలత, తేజావత్ కృష్ణలు మాట్లాడుతూ ఈఎల్ ఎన్‌క్యాష్‌మెంట్స్‌ను నిమ్స్ ఎగ్జిక్యూటీవ్ బోర్డు ఆమోదించినా



యాజామన్యం పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.56 ప్రకారం గ్రాట్యూటీ మొత్తాన్ని రూ.16లక్షల వరకు పెంచి అమలు చేయాలని, జీవోఎంఎస్ నం. 209 ప్రకారం మూడు నెలల శిశు సంరక్షణ సెలవులను మంజూరు చేయాలన్నారు.కానీ, యాజమాన్యం పట్టింపు లేని దోరణి అవలంభిస్తుందన్నారు. నిమ్స్‌లో ఖాళీగా ఉన్న పోస్టులకు శాశ్వత నియామకాలు చేపట్టాలని, కాంట్రాక్ట్ నర్సింగ్ అధికారులను క్రమబద్ధీకరించాలని, క్లినికల్ నర్సింగ్ అధికారులు, నిమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సిబ్బందికి జాతీయ నర్సింగ్ కౌన్సిల్ ప్రకారం సరైన హోదా కల్పించాలన్నారు. నర్సింగ్ ఉద్యోగులకు సంవత్సరానికి వైద్య పరీక్షల సౌకర్యం కల్పించాలని, సూచించిన మందులను పూర్తి స్థాయిలో సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్స్ కుటుంబీకులకు కూడా నిమ్స్‌లో వైద్య సేవలను పునరుద్ధరించాలన్నారు. మెడికల్ సప్లయిస్‌ను సమృద్ధిగా అందించాలని, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌కు ప్రత్యేక కార్యాలయ గదులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేవలం నర్సింగ్ అధికారుల్లో కొనసాగుతున్న వ్యత్యాసాన్ని తొలగించాలని, మోడల్ క్యాలెండర్ ప్రకారం ప్రమోషన్ విధానం అమలు చేసి ఉద్యోగులకు కల్పించాలని కోరారు.

# ఆమనగల్‌లో వీధి కుక్కలు, కోతుల బెడద.

**- కమిషనర్‌కి వినతి**



**ఆమనగల్ డిసెంబర్ 8 (నిజాయితి)**
పట్టణంలో పెరుగుతున్న వీధి కుక్కలు, కోతుల బెడదపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నేతలు ఆమనగల్ మున్సిపల్ కమిషనర్ ఎం. శంకర్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ, బీజేపీ రాష్ట్ర నాయకుడు కండె హరిప్రసాద్ మాట్లాడుతూ..పట్టణంలోని పలు వీధుల్లో వీధి కుక్కల సంఖ్య అధికమై, చిన్నపిల్లలు ఆడుకుంటున్న సమయంలో ప్రమాదాల పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. బైక్ పై ప్రయాణించే వారిని వెంటాడటం, రాత్రి తెల్లవారుజామున ప్రజలు బయటకు రావడానికి భయపడే స్థితి నెలకొందన్నారు. కోతుల సంఖ్య నియంత్రణ లేకుండా పెరిగిపోవడం వల్ల ఇళ్లలోకి చొరబడి వస్తువులను ధ్వంసం చేయడం, ఆహార పదార్థాలు నాశనం చేయడం, పెద్దలకు పిల్లలకు కూడా ప్రమాదం తలపెడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పట్టణంలో ప్రత్యేక మంకీ క్యాచర్లను ఏర్పాటు చేసి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చెక్కల లక్ష్మణ్, కృష్ణ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి అభివృద్ధిపై కవిత షాకింగ్ కామెంట్స్



**హైదరాబాద్, డిసెంబర్ 8:** హైదరాబాద్‌కు కూకట్‌పల్లి కామధేనువుగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితఅన్నారు. సోమవారం కూకట్‌పల్లిలో పర్యటించిన కవిత... వై జంక్షన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లా పర్యటనలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో తమ పర్యటన సాగుతోందన్నారు. ఇక్కడ 2 వేల కోట్ల రూపాయల విలువైన భూములను ప్రభుత్వం అమ్మిందని... కానీ కూకట్‌పల్లి నియోజకవర్గం కోసం కనీసం రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు.గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ అని గొప్పగా పెడుతున్నారని.. కానీ కూకట్‌పల్లిలో కనీస వసతులు లేవన్నారు. ఇక్కడ ఒక్క స్టేడియం కూడా లేదని విమర్శించారు. అసలు హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ అని ఎలా చెబుతున్నారని ప్రశ్నించారు. జేఎన్టీయూ మెట్రో స్టేషన్ వద్ద విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఉందన్నారు. కూకట్‌పల్లి అంటే ఒక మిని ఇండియా మాదిరిగా ఉందన్నారు. కానీ ఇక్కడ పేదవాళ్లు రెంట్‌కు ఇళు తీసుకునే పరిస్థితి కూడా లేదని చెప్పుకొచ్చారు.ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే వచ్చి ఓట్లు అడుగుతున్నారని.. ఓట్లు లేనప్పుడు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకోవటం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. పాలక పక్షం పట్టించుకోవటం లేదని.. ప్రతిపక్షం అడగటం లేదన్నారు. అందుకే జాగృతి బాధ్యతను భుజాన వేసుకొని ప్రశ్నిస్తోందని తెలిపారు. కూకట్‌పల్లిలో భూములు అమ్మడే కాదు.. ఇక్కడ అభివృద్ధిపై కాంగ్రెస్ శ్రద్ధ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు.

# ఐఏఎస్ ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు



ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టు లో చుక్కెదురైంది. కేడర్ కేటాయింపుపై గతంలో క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ స్టే విధించింది. ఈ పరిణామంతో ఆమ్రపాలికి తాత్కాలికంగా చుక్కెదురైంది. గత ఏడాది అక్టోబర్‌లో కేంద్రంలోని డీవోపీటీ ఆమ్రపాలిని ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆమ్రపాలి డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేయగా.. క్యాట్ ఆమెకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. క్యాట్ ఆదేశాల మేరకు.. ఐఏఎస్ అధికారి హరికిరణ్‌తో స్వాపింగ్ (మార్పిడి) పద్ధతి ద్వారా ఆమ్రపాలిని తెలంగాణ రాష్ట్రానికి కేటాయించడం జరిగింది.అయితే.. క్యాట్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ డీఓపీటీ తెలంగాణ హైకోర్టులో అప్పీల్‌కు వెళ్లింది. ఐఏఎస్ కేటాయింపు నిబంధనల ప్రకారం.. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీఓపీటీ ప్రధానంగా వాదించింది. ఐఏఎస్ హరికిరణ్ రిజర్వ్ కేటగిరీకి చెందిన అధికారి కాబట్టి.. ఓపెన్ కేటగిరీకి చెందిన ఆమ్రపాలికి ఆయనతో స్వాపింగ్ చేయడం నిబంధనలకు విరుద్ధమని డీవోపీటీ హైకోర్టు దృష్టికి తీసుకువచ్చింది. డీవోపీటీ అప్పీల్‌ను పరిశీలించిన హైకోర్టు.. క్యాట్ ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు 6 వారాలకు వాయిదా వేసింది. అప్పటివరకు క్యాట్ ఉత్తర్వులు అమలులో ఉండవని, వాటిపై స్టే కొనసాగుతుందని హైకోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా కౌంటర్ దాఖలు చేయాలని ఐఏఎస్ ఆమ్రపాలి తరపు న్యాయవాదికి కూడా హైకోర్టు ఆదేశించింది.కాగా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐఏఎస్ ఆమ్రపాలిని హెచ్ఎండీ జాయింట్ కమిషనర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమించారు. అయితే డీవోపీటీ ఆదేశాల మేరకు ఏపీ కేడర్‌కు వెళ్లాల్సి వచ్చింది. ప్రస్తుతం ఆమె ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, ఏపీ టూరిజం అథారిటీ సీఈ వోగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆ తర్వాత క్యాట్‌లో అప్పీలు చేయగా.. తెలంగాణకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా క్యాట్ ఉత్తర్వులపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది.

# బిల్డప్ బాబాయ్ రేవంత్ రెడ్డి ఏం మాట్లాడినా అబద్ధమే




**హైదరాబాద్:** రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. ‘రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు.ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళ్లు కూడా పత్తా లేరు. ఆ దరఖాస్తులను పట్టించుకున్న నాథుడే లేడు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమంది. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన గౌడు గు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు.కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు. కేసీఆర్ ప్రతి ఊరికి పల్లె దవాఖానాలు, పెద్ద పెద్ద ప్రభుత్వ హాస్పిటళ్లు కడితే, రేవంత్ రెడ్డి ప్రతి ఊరికి ఒక బారు, పబ్ పెట్టుకోమని చెప్తున్నాడు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూరు?డు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది.అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు. ఫైనాన్స్‌లో బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్ఠానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏంది? . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా?’ అని హరీశ్ రావు దుయ్యబట్టారు.

# సింగరేణిలో అప్రెంటిస్‌షిప్ దరఖాస్తుల ఆహ్వానం



**హైదరాబాద్:** ఏడాది పాటు అప్రెంటిస్‌షిప్ చేసేందుకు సుముఖంగా ఉన్నవారి కోసం సింగరేణి సంస్థ శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఆన్‌లైన్ ద్వారా భ్యర్థులు ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకో వాల్సి ఉంటుంది. ఆ ప్రతిని విద్యార్హత, కుల ధ్రువీకరణ, ఆధార్‌కార్డుతో కలిపి సమీపంలోని ఏరియా ఒకేషనల్ ట్రైనింగ్? సెంటర్లలో అందజేయాల్సి ఉయింది. 18 సంవత్సరాలు నిండి 28 ఏళ్లలోపు వారు అర్హులు. రిజర్వేషన్? అభ్యర్థులకు 33 ఏళ్ల లోపు వర్తిస్తుంది.దాదాపు 95 శాతం స్థానికులకే : స్థానికులకు 95 శాతం, స్థానికేతరులకు 5 శాతం రిజర్వేషన్? పద్ధతిన అప్రెంటిస్ చేసే అవకాశాన్ని కల్పించనున్నారు. భద్రాద్రి కొత్త గూడెం, ఖమ్మం, వరంగల్? రూరల్?, వరంగల్? అర్బన్, జనగాం, ములుగు, మహబూబాబాద్?, జయశంకర్? భూపాలపల్లి, పెద్దపల్లి, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ఆదిలాబాద్, నిర్మల్ మంచిర్యాల, అసిఫాబాద్? అభ్యర్థులను స్థానికులుగా మిగిలిన జిల్లాల అభ్యర్థులను స్థానికేతరులుగా గుర్తిస్తారు. అభ్యర్థుల సీనియారిటీ ప్రాతిపదికగా అవకాశాన్నిస్తా రు. ఒకే సంవత్సరం ఉత్తీర్ణులైతే వారి మార్కుల ఆధారంగా సీటు కేటాయిస్తారు.తుది జాబితాను కార్పొరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసే ప్రత్యేక కమిటీ నిరయిస్తుంది.సింగరేణిలో మహిళలకు అవకాశం : మహిళా సాధికారతలో భాగంగా సింగరేణి బొగ్గు గనుల యాజమాన్యం ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళలకు భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేసే అవకాశం కల్పిస్తోంది. ఈ ఉద్యోగాలకు మహిళలను ఎంపిక చేయడం సింగరేణి చరిత్రలో ఇదే తొలిసారి. సింగరేణి సంస్థలో ప్రస్తుతం జనరల్? అసిస్టెంట్? లేదా బదిలీ వర్కర్?గా పనిచేస్తున్న వారు దీనికి అర్హులు.35 సంవత్సరాలు లోపు వయసు ఉండి కనీసం ఏడో తరగతి పాసైన మహిళా అభ్యర్థులు ఈ ఆపరేటర్? పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చు అని యాజమాన్యం పేర్కొంది. దరఖాస్తు చేసుకునే మహిళలు శారీరక సామర్థ్యం కలిగి ఉండాలని తెలిపింది. వారికి కనీసం ద్విచక్ర లేదా నాలుగు చక్రాల వాహన డ్రైవింగ్? లైసెన్సు కలిగి ఉండాలని అది ఆగస్టు 2024 కన్నా యాజమాన్యం తెలిపింది.ఎంపిక విధానం : ఈ అర్హతలు కలిగిన మహిళా ఉద్యోగులు వారికి ఇచ్చిన నమూనాతో అప్లికేషన్లను నింపి వాటిని పూర్తి చేసి సంబంధిత శాఖాధిపతి, గని మేనేజర్, జనరల్ మేనేజర్?కు అందించాలని యాజమాన్యం తెలిపింది. వారి దరఖాస్తులు స్వీకరణ పూర్తయిన తర్వాత జనరల్? మేనేజర్? సీపీపీ నేతృత్వంలో ఒక కమిటీని వేస్తారు. వారి ఈ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి కనీస అర్హత కలిగిన మహిళా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆ తర్వాత వారి జాబితాను విడుదల చేస్తారు.

# తెలంగాణలో రెండ్రోజుల పాటు చలిగాలులు - ఎల్లో హెచ్చరికలు జారీ



**హైదరాబాద్:** తెలంగాణలోని ఉత్తర, పశ్చిమ జిల్లాల్లో ఇవాళ, రేపు చలిగాలులు వీచే అవకాశం ఉందని తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉమ్మడి ఆదిలాబాద్?తో పాటు సంగారె డ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో చలి తీవ్రత అధికంగా ఉండే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ఈ జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడించింది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ో?గ్రతలు సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలోకి క్రింది స్థాయి గాలులు ప్రధానంగా ఈశాన్య దిశ నుంచి వీస్తున్నాయని తెలిపింది.ఉమ్మడి ఆదిలాబా ద్?లో గజగజే : రాష్ట్రంలో రాత్రి నుంచి ప్రారంభం అవుతున్న చలి ఉదయం పూట తీవ్ర స్థాయిలో ఉంటోంది. చలి తీవ్రతకు ఇంట్లో నుంచి అడుగు బయట పెట్టాలంటే వణుకు పుడుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, నిర్మల్? వంటి జిల్లాలో సాధారణ ఉష్ో?గ్రతలు మరింత కనిష్టానికి పడిపోతున్నాయి.వెచ్చని దుస్తులు ధరించడం : చలిగాలుల ప్రభావం నుంచి తమను తాము కాపాడుకోవడానికి ప్రజలు తగు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ చలి తీవ్రత నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారి పట్ల అదనపు శ్రద్ధ వహించాలని చెబుతున్నారు. చలి తీవ్రత పెరిగే క్రమంలో ఉదయం వేళల్లో, రాత్రి సమయాల్లో వెచ్చని దుస్తులు ధరించడం, అవసరమైతే తప్ప బయటకు రాకుండా ఉండటం మంచిదని వైద్యనిపుణులు చెబుతున్నారు. పొగమంచు, చలి కారణంగా వాహనదారులు కూడా రహదారులపై పలు జాగ్రత్తలు పాటించి ప్రయాణించాలని హెచ్చరించారు. ఉదయం చలికాలంలో ప్రమాదాలు జరగడానికి ఎక్కువగా అవకాశాలు ఉంటాయన్నారు.హైదరాబాద్?లో పడిపోతున్న ఉష్ో?గ్రతలు : రోజురోజుకు హైదరాబాద్? నగరంలో చలి తీవ్రత పెరుగుతోంది. చాలా ప్రాంతాల్లో రాత్రి కూడా విజృంభిస్తున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు జలుబు, దగ్గు, జ్వరం, ముక్కుకారటం లాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. న్యుమోనియా, ఇన్‌ఫ్లూయెంజా కేసులు కూడా పెరుగుతున్నాయి. ముఖ్యంగా చలికాలంలో సరైన ఆహారపు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా విటమిన్లు, మినరల్స్‌తో వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవచ్చునని ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావు తెలిపారు.సమతుల ఆహారంతోనే శరీరం వెచ్చగా : చిరుధాన్యాలతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల చలి వాతావరణంలో ఎంతో మేలు చేస్తుంది. జొన్న, రాగి, సామలు, అరికలు, కొర్రలు, సజ్జలు, ఊదలతో చేసిన రొట్టెలు, జావ, సూప్స్, చిరుతిళ్లు శరీరానికి కావాల్సిన మిటమిన్లను పుష్కలంగా అందిస్తాయి. గాలుల తీవ్రత ఎక్కువగా ఉండడానికి అనేక రకాల కారణాలు ఉన్నాయని అందులో ప్రధానమైంది తెలంగాణకు ఉన్న ప్రత్యేకమైన భౌగోళిక పరిస్థితి అని నిపుణులు చెబుతున్నారు.

# ఎన్నికల సమయంలో కేసు నమోదైతే జీవితాంతం స్టేషన్ చుట్టే




ఎన్నికల సమయంలో ఒకసారి కేసు నమోదైతే జీవితాంతం పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సి ఉంటుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు. సోమవారం పెన్‌పహాడ్ మండలంలో ఈ నెల 14న నిర్వహిస్తున్న రెండో విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నియమావళిపై పోటీ అభ్యర్థులకు రైతు వేదికలో ఎస్పీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా, శాంతియుత వాతావరణంలో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలన్నారు. గ్రామాల్లో అభ్యర్థులు ఎవరి ప్రచారం వారు నిర్వహించుకోవాలని, ఒకరిపై ఒకరు ద్వేషించుకోకూడదన్నారు. తమ ప్రచారాన్ని శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. గ్రామాల్లో వాహనాలు, మైక్‌సెట్లు వాడే అభ్యర్థులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, అనుమతులు లేకుండా ప్రచారం నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు.సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు చేస్తూ వీడియోలు పోస్ట్ చేయకూడదని, అభ్యర్థులు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల లోపు మాత్రమే గ్రామాల్లో ప్రచారం నిర్వహించుకోవాలన్నారు. గ్రామాల్లో గోడ రాతలు, పోస్టర్లు, ప్రభుత్వ కార్యాలయాలపై వేయకూడదని, ప్రైవేట్ భవనాలపై వేసేప్పుడు తప్పనిసరిగా యజమానుల అనుమతి తీసుకుని ప్రచారం చేయాలని సూచించారు. ప్రత్యేకంగా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు డబ్బు, మద్యం ప్రలోభాలు, బెదిరింపులు కలిగించడం వంటి చర్యలపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. శాంతిభద్రత విషయంలో ఎంతటి వారినైనా ఎలాంటి రాజీలేదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, తాసీల్దార్ లాలూ నాయక్, ఎంపీడీఓ జానయ్య, సీఐ రాజశేఖర్, ఎస్ఐ కాస్తాల గోపికృష?, మండల ప్రత్యేక అధికారి రాములు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజమే మనందరి లక్ష్యం : సీపీ సన్ ప్రీత్ సింగ్




**హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 8:** అవినీతి రహిత సమాజం ఏర్పాటు చేయడం మన అందరి లక్ష్యమని వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. అవినీతి వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనర్ జండా ఊపి ప్రారంభించారు. హనుమకొండ జూనియర్ కళాశాల నుంచి అశోక సెంటర్ వరకు నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీలో విద్యార్థులతో పాటు, స్వచ్ఛంద సంస్థలకు సభ్యులు, ఏసీబీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీపీ సన్‌ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడం ద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని, భవిష్యత్తులో అవినీతి నిర్మూలనలో విద్యార్థి, యువత పాత్ర చాలా కీలకమన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ డీఎస్పీ సాంబయ్య, ఇన్‌స్పెక్టర్ రాజు, ఇతర ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేకు నిరసన సెగ ప్రచారం ఆపేసి మధ్యలోనే వెళ్లిపోయిన వెడ్మ బొజ్జు



**మంచిర్యాల జిల్లా :** పంచాయతీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు మరోసారి నిరసన సెగ తగిలింది. నిన్న నిర్మల్ జిల్లా పెంబిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేని ప్రజలు నిలదీయగా.. ఇవాళ మంచిర్యాల జిల్లాలోనూ అదే సీన్ రిపీటయ్యింది.మంచిర్యాల జిల్లా జన్నారం మండలం దేవునిగూడ గ్రామంలో సోమవారం నాడు సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొన్నారు. ఓట్లు అడుగుతున్న సమయంలో గ్రామంలోని మహిళలు ఆయన్ను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదని.. ఇప్పుడు మళ్లీ ఓట్ల కోసం ఎలా వచ్చారని నిలదీశారు. ఇలా మహిళలు ఒక్కొక్కరుగా ప్రశ్నలు సంధించడంతో సమాధానం చెప్పలేక.. ప్రచారం మధ్యలోనే ఆపేసి వెడ్మ బొజ్జు అక్కడి నుంచి వెళ్లిపోయారు.శనివారం నిర్మల్ జిల్లాలో.నిర్మల్ జిల్లా పెంబిలో కాంగ్రెస్ మద్దతుతో సర్పంచ్‌గా పోటీచేస్తున్న మల్లపెల్లి సత్యనారాయణస్వామి తరఫున ప్రచారం చేసేందుకు శనివారం ఎమ్మెల్యే బొజ్జు ఎస్సీకాలనీకి వెళ్లారు. ఓట్లు అడుగుతున్న సమయంలో పలువురు ఆయన్ను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరిచేశారు. ‘రెండేండ్ల పాలనలో మాకు ఏం మేలు చేశారు? రుణమాఫీ, రైతు భరోసా పేరిట మోసం చేశారు’ అంటూ పలువురు యువకులు, మహిళలు నిలదీశారు. కేవలం ఓట్ల సమయంలోనే వచ్చావని, ఇప్పటివరకు తమ కాలనీకి ఎందుకు రాలేదని విరుచుకుపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులోనూ అన్యాయం జరిగిందని మండిపడ్డారు.

# తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సేవాడేస్



**హైదరాబాద్:** తెలంగాణ అమెరికా తెలుగు సంఘం () ‘సేవాడేస్’ పేరుతో పెద్ద ఎత్తున సామాజిక కార్యక్రమాలు నిర్వహించనున్నది. ఈ టీటీఏ సేవాడేస్ 2025 డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 23 వరకు తెలంగాణ జిల్లాల్లో కొనసాగనుననాయి. ఈ నెల 14న గచ్చిబౌలిలో ‘10కే రన్’తో డ్రగ్స్‌పై భారీ స్థాయిలో అవగాహన కార్యక్రమం జరుగనున్నది. 25న టీటీఏ 10వ వార్షికోత్సవ వేడుకలు చేపడుతారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీటీఏ నాయకులు ‘టీటీఏ సేవాడేస్ 2025’ వివరాలు ప్రకటించి, కార్యక్రమాల గురించి వివరించారు. సేవాడేస్‌లో భాగంగా ఆరోగ్యం, విద్య, సమాజ అభివృద్ధి, యువత అవగాహనా కార్యక్రమాలు, మాదకద్రవ్యాల నివారణపై చైతన్యం, రక్తదానం, ఆహార పంపిణీ, గిరిజన ప్రాంతాలకు మద్దతు తదితర 40పైగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# వల్లభనేని వంశీకి బిగ్ షాక్



**విజయవాడ, డిసెంబరు 8 :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత వల్లభనేని వంశీమోహన్‌కు బిగ్ షాక్ తగిలింది. వంశీ ప్రధాన అనుచరుడు కొమ్మా కోట్లును విజయవాడ పటమట పోలీసులు (సోమవారం) అదుపులోకి తీసుకున్నారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏ2గా ఉన్నారు కొమ్మా కోట్లు.గత కొంతకాలంగా ఆయన అజ్ఞాతంలో ఉంటున్నట్లు తెలుస్తోంది. ఎట్టకేలకు కొమ్మా కోట్లును పటమట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, కొమ్మా కోట్లును ఇవాళ అరెస్ట్ చేసినట్లు చూపనున్నారు పోలీసులు. విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించిన అనంతరం కోర్టుకు పోలీసులు తీసుకువచ్చారు. న్యాయాధికారి ముందు కొమ్మా కోట్లును హాజరు పరిచారు పోలీసులు. ఈ సందర్భంగా కొమ్మా కోట్లు మీడియాతో మాట్లాడారు.నేను ఏ తప్పూ చేయలేదు:కొమ్మల కోట్లుసత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో తన ప్రమేయం ఏమీ లేదని కొమ్మా కోట్లు స్పష్టం చేశారు. తాను ఏ తప్పూ చేయలేదని, తన మీద పోలీసులు కేసు నమోదు చేశారని చెప్పుకొచ్చారు. అందువల్లే ఈరోజు పటమట పోలీస్టేషన్‌కు వచ్చి తాను లొంగిపోయానని తెలిపారు. కోర్టులో తనకు న్యాయం జరగుతుందనే నమ్మకం ఉందని కొమ్మా కోట్లు పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ సర్కిల్‌కు వాజ్‌పేయి పేరు టీడీపీ అభ్యంతరం




**కృష్ణాజిల్లా, మచిలీపట్నం డిసెంబరు 8 :** మచిలీపట్నంలో ఎన్టీఆర్ సర్కిల్ వివాదాస్పదంగా మారింది. గత రెండు రోజుల క్రితం హౌసింగ్ బోర్డు రింగ్‌కు దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి సర్కిల్ అని నామకరణం చేసి ప్లెక్సీలు ఏర్పాటు చేశారు బీజేపీ నేతలు. సోమవారం అదే రింగ్‌లో వాజ్‌పేయి విగ్రహా శంకుస్థాపనకు సిద్ధమయ్యారు బీజేపీ నేతలు. ఈ క్రమంలోనే వాజ్‌పేయి పేరు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు తెలుగుదేశం నేతలు.ఈ నేపథ్యంలోనే హౌసింగ్ బోర్డు రింగ్‌లో కూర్చుని నిరసన తెలిపారు అర్బన్ బ్యాంక్ చైర్మన్ దిలీప్ కుమార్. గతంలోనే హౌసింగ్ బోర్డు రింగ్ సెంటర్‌ను ఎన్టీఆర్ సర్కిల్‌గా నామకరణ చేస్తూ మున్సిపాల్టీలో తీర్మానం చేసిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని మున్సిపాల్టీలో తీర్మానం చేసింది అప్పటి పాలకవర్గం. ఎన్టీఆర్ సర్కిల్‌గా ఉన్న ఈ సెంటర్‌ను.. వాజ్‌పేయి సర్కిల్ గా ఎలా పెడతారని ప్రశ్నిస్తున్నారు టీడీపీ నేతలు. వాజ్‌పేయీ సర్కిల్‌గా పెట్టవద్దని తెలుగు తమ్ముళ్ల ఆందోళనకు దిగారు. ఇదే క్రమంలో హౌసింగ్ బోర్డ్ రింగ్‌కు వచ్చి బీజేపీ నేతలు కూడా పోటా పోటీగా నిరసన తెలిపారు. ఇప్పుడు ఈ వివాదం మచిలీపట్నంలో చర్చనీయాంశంగా మారింది.

# ఎమ్మెల్యే మాధవి ప్రోటోకాల్ అంశం ప్రివిలేజ్ కమిటీ ఏం తేల్చిందంటే




**అమరావతి, డిసెంబర్ 8:** అసెంబ్లీ కమిటీ హాల్‌లో ప్రివిలేజ్ కమిటీ (సోమవారం) భేటీ అయ్యింది. ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ పితాని సత్యనారాయణ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి విషయంలో ప్రోటోకాల్ పాటించడంలో నిర్లక్ష్యంపై కమిటీ విచారించింది. రిమ్స్‌లో క్యాథ్లాబ్ ప్రారంభోత్సవ శిలా ఫలకంలో ఎమ్మెల్యే పేరు లేకపోవడంపై చర్చ జరిగింది. ఈ వ్యవహారానికి సంబంధించి అప్పటి మెడికల్ సూపరింటెండెంట్, డీఆర్వోను కమిటీ ప్రశ్నించింది. గత వాయిదాకు ఇరువురు హాజరుకాకపోవటంపై తీవ్రంగా మందలించింది. ప్రభుత్వం మారిందనే స్పృహ లేకుండా పనిచేస్తున్నారా అని కమిటీ మండిపడింది.తీరు మారకుండా ఎమ్మెల్యేల పట్ల అగౌరవంగా ఉంటున్నారని కమిటీకి మాధవీ రెడ్డి ఫిర్యాదు చేశారు. జరిగిన తప్పును అంగీకరించి కమిటీకి నాటి సూపరింటెండెంట్ క్షమాపణలు చెప్పారు. తప్పు పునరావృతం కాకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. అయితే ఈ వ్యవహారంపై పొంతన లేని సమాధానాలు చెప్పిన నాటి డీఆర్వోపై కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మరోసారి విచారణకు రావాలని ఇరువురునీ ఆదేశించింది. అలాగే 2019-24 మధ్య ఎమ్మెల్యేగా తనకు జరిగిన ప్రోటోకాల్ ఉల్లంఘనలపై జోగేశ్వరరావు ఇచ్చిన ఐదు ఫిర్యాదులపైనా కమిటీ చర్చించింది. ఐదు ఫిర్యాదులపై నాటి అసెంబ్లీ సిబ్బంది నోటీసులు కూడా పంపకపోవటంపై కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. నాటి ప్రభుత్వ పెద్దల ఒత్తిడికి తలొగ్గే ప్రోటోకాల్ పాటించలేకపోయామని అధికారులు వివరణ ఇచ్చారు. కమిటీని క్షమాపణలు కోరి, తప్పు పునరావృతం కాకుండా చూసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

# ఏపీలో ఫ్లవర్ ఎక్స్‌పో ఆకట్టుకుంటున్న ప్రత్యేక మొక్కల ప్రదర్శన

**విజయవాడ, డిసెంబరు 8 :** రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఫ్లవర్ ఎక్స్‌పో డిసెంబరు 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఫ్లవర్ ఎక్స్‌పోకు పలు ప్రపంచ దేశాల నుంచి కూడా మొక్కలను తీసుకువచ్చి ప్రదర్శించారు. విజయవాడ వాసులు ఈ ఎక్స్‌పోను సందర్శించి తమకు కావాల్సిన మొక్కలను కొనుగోలు చేశారు. పలువురు అందమైన మొక్కలతో సెల్ఫీలు దిగి సందడి చేశారు. నాలుగు రోజుల పాటు నగర వాసులను అలరించింది ఈ ఫ్లవర్ ఫ్లవర్ ఎక్స్‌పో. ఈ ప్రదర్శనలో దేశా, విదేశాలకు చెందిన మొక్కలు ఎంతో స్పెషల్‌గా నిలిచాయి. బోన్సాయ్ మొక్కలు ఈ ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.ఫ్లవర్ ఎక్స్‌పోలో 90 స్టాల్స్ ఏర్పాటు చేశాం: ఉషారాణిఈ మేరకు రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వాహకులు ఉషారాణి మీడియాతో మాట్లాడారు. సిద్ధార్థ్ హోటల్ మేనేజ్‌మెంట్ ఆవరణలో ఫ్లవర్ ఎక్స్‌పో ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు 90 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. నగరవాసులు భారీ సంఖ్యలో ఫ్లవర్ ఎక్స్‌పోకు వచ్చారని తెలిపారు. మొక్కలు, వాటిని పెంచటానికి అవసరమైన సామగ్రిని కూడా ఇక్కడ అమ్ముతున్నట్లు తెలిపారు.ఫ్లవర్ ఎక్స్‌పో ఇతర దేశాల మొక్కల ప్రదర్శన: రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు పద్మశ్రీఫ్లవర్ ఎక్స్‌పోలో వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా వచ్చిన మొక్కల ప్రదర్శన జరిగిందని రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు పద్మశ్రీ తెలిపారు. ఈ రోజుతో ఈ ప్రదర్శన ముగుస్తుందని చెప్పుకొచ్చారు. ఫ్లవర్ ఎక్స్‌పోలో నగర వాసులు పలు రకాల మొక్కలు కొనుగోలు చేశారని పేర్కొన్నారు.

# కరెంట్ ఛార్జీలపై సీఎం చంద్రబాబు గుడ్‌న్యూస్



**అమరావతి, డిసెంబర్ 8:** విధ్వంసమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మళ్ళీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లా డుతూ. టీడీపీ అనేక విజయాలను చవిచూసిందని.. కానీ 2024 విజయం నమ్మకం, విశ్వాసం మీద వచ్చిందని తెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. పరీక్ష రాసినప్పుడు పిల్లలు ఎంత టెన్షన్‌గా ఉంటారో తాము అంతే టెన్షన్‌గా ఉంటామని చెప్పుకొచ్చారు. జీఎస్డీపీ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని తెలిపారు.ఈ రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టగలుగుతారా అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని.. అయితే సిట్యుయేషన్ చూసి పారిపోమని ప్రజలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. నాడు సూపర్ సిక్స్ తీసుకువచ్చామని... అయితే అభివృద్ధికి నిధులు లేవన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ బాగా తగ్గి అభివృద్ధి లేకుండా పోయిందని వెల్లడించారు. తరువాత అన్ని వ్యవస్థలను గాడిన పెట్టామన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌ను బాగా పెంచామని.. సుపరిపాలనకు టెక్నాలజీని అభివృద్ధి చేశామని అన్నారు. ఆగిపోయిన స్కీంలు అన్నింటినీ తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు.సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో చేపట్టామన్నారు. 18 నెలలుగా ప్రతి గంట, ప్రతి క్షణం కష్టపడ్డామన్నారు. 93 స్కీంలను మరలా రివైవ్ చేసినట్లు తెలిపారు. రూ. 9000 కోట్ల సోలార్ విండ్ రెన్యూవబుల్ ఎనర్జీ కింద నాటి ప్రభుత్వం డబ్బులు పెంచేసిందని విమర్శించారు. కరెంటు చార్జీలు పెంచకుండా వ్యవస్థను నిలబెట్టామన్నారు. కరెంటు చార్జీలు ఈ ఏడాది కూడా పెంచమని. వచ్చే ఏడాది పెంచుకుంటామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో చాలా చోట్ల గ్రౌండ్ వాటర్ పెంచగలిగామన్నారు. ఏపీ బ్రాండ్ రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్నదని.. పరిశ్రమలను వెళ్లగొట్టారని మండిపడ్డారు. విద్యా వ్యవస్థలో ఆంగ్ల మీడియం అని చెప్పి డ్రాపవుట్‌లను పెంచారన్నారు. ఆలిండియా లెవల్‌లో టాప్ ఫైవ్ ఉన్న ఎడ్యుకేషన్ సిస్టంను టాప్ త్రీ లేదా వన్‌కు తీసుకువస్తామని స్పష్టం చేశారు.భూగర్భ జలాలను పెంచడం కూడా చేశామన్నారు. ఇటీవల జరిగిన ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పెట్టుబడుల గురించి అందరికీ తెలిసిందన్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయం ఎలా పెరిగిందో చూస్తే రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతోందని అర్థమవుతోందన్నారు.ఇలాంటి వారితో రాజకీయం చేయడం తనకు సిగ్గు అనిపిస్తోందన్నారు. సింగయ్య అనే వ్యక్తిని కారు కింద తొక్కిం చేసి ఆయన భార్యతోనే తమపై ఆరోపణలు చేయిస్తూ మీడియా సమావేశం పెట్టించారని సీఎం చంద్రబాబు వివరించారు. హైదరాబాద్ నుంచి మద్యం సేవిస్తూ వచ్చి ప్రమాదంలో పాస్టర్ మరణిస్తే.. ఆ ఘటనను కూడా హత్య కింద చిత్రీకరించే ప్రయత్నం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇలా ప్రతీ అంశంలోనూ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారంటూ వైసీపీ అగ్రనేతల వైఖరిపై సీఎం చంద్రబాబు నిప్పులు చెరిగారు.నెల్లూరు ఒకప్పుడు ప్రశాంతమైన నగరమని.. కానీ ప్రస్తుతం ఆ నగరంలో లేడీ డాన్‌లు తయారయ్యారని విమర్శించారు. వారు హత్యలు చేస్తున్నారు.. గంజాయి డాన్‌లుగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎలాంటి సమస్య ఉండేది కాదని.. ప్రజలకు ఈ విషయాలన్నీ తెలియాలనే ఉద్దేశంతో అన్నీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన తరువాత టీడీపీ అయిదేళ్ళు అధికారంలో ఉందన్నారు. ఇక్కడ సరాసరి జీఎస్టీ 13.5 శాతం సాధించామని. కేంద్ర జీఎస్డీపీ కన్నా ఎక్కువ సాధించామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక 12.02 శాతం వృద్ధి సాధించామని. ఆల్ ఇండియా లెవల్‌లో 9.8 శాతంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.కాగా.. 2025-26 తొలి అర్థ సంవత్సరం (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్)... అలాగే 2వ త్రైమాసికం (జూలై నుంచి సెప్టెంబర్) ఫలితాలను సీఎం విడుదల చేశారు. స్థిర ధరల వద్ద నమోదైన ఆర్థిక వృద్ధి, రాష్ట్ర స్థూల ఉత్పత్తి, గ్రాస్ వాల్యూ అడిషన్, వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలు నమోదు చేసిన వృద్ధి గణాంకాలు ముఖ్యమంత్రి విడుదల చేశారు.

# సొంత ఇలాకాలో జగన్‌కు గట్టి ఎదురుదెబ్బ



**కడప, డిసెంబర్ 8:** ఏపీలో అధికారం కోల్పోయినప్పటి నుంచి వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. కేవలం 11 సీట్లతో ఘోర ఓటమిని చవిచూసిన జగన్‌కు.. పార్టీ నేతలు కూడా కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత ముఖ్య నేతల నుంచి కిందస్థాయి శ్రేణులు అందరూ కూడా పార్టీని వీడుతున్నారు. ఓటమి మొదలు జగన్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. తాజాగా సొంత ఇలాకాలో జగన్‌కు ఆ పార్టీ నేతలు భారీ షాక్ ఇచ్చారు. పులివెందులలో వైసీపీ నుంచి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి.వేంపల్లి పట్టణంలో పలువురు నేతలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. (సోమవారం) పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి సమక్షంలో కొంతమంది వైసీపీ శ్రేణులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ బీటెక్ రవి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిన పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. చంద్రబాబు నాయుడు పాలన చూసి పులివెందుల వైసీపీ నేతలు పార్టీలో చేరుతున్నారని బీటెక్ రవి వెల్లడించారు.

# వర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడి కేసులో ఎవరిని ఉపేక్షించం



**తిరుపతి :** తిరుపతి సంస్కృత వర్సిటీలో విద్యార్థిని పై లైంగిక దాడి పట్ల ఏపీ హోం మంత్రి వంగలపుడి అనిత( స్పందించారు. బాధిత విద్యార్థికి న్యాయం చేస్తామని, కేసులో ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మహిళల రక్షణే తమ ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను తిరుపతి ఎస్పీ, పోలీసు ఉన్నతాధికారుల నుంచి అడిగి తెలుసుకున్నానని, బాధితురాలి నుంచి పోలీసులు వెంటనే ఫిర్యాదు తీసుకున్నారని వెల్లడించారు. కేసును తిరుపతి ఎస్పీ వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారని వివరించారు. పూర్తిస్థాయి విచారణ కోసం పోలీసుల బృందం ఒడిశాకు వెళ్లిందని తెలిపారు.తిరుపతి నేషనల్ సంస్కృత యూనివర్సిటీలో ఒడిశాకు చెందిన యువతి బీఎడ్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఆ యువతిపై అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మణ్ కుమార్ (లైంగికంగా వేధింపులకు గురి చేసి, శారీరక సంబంధం పెట్టుకుని గర్భవతిని చేశాడు. లక్ష్మణ్ కుమార్ లైంగిక దాడికి పాల్పడ గా ఆ దృశ్యాలను మరో అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్ రెడ్డి మొబైల్ ఫోన్లో చిత్రీకరించాడు.ఆ తర్వాత ఇద్దరూ ఆ విద్యార్థినిని బ్లాక్ మెయిల్ చేయగా.. వేధింపులు తాళలేక బాధిత విద్యార్థిని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కృష్?మూర్తికి ఫిర్యాదు చేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. వీసీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టి ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్ల సెల్‌ఫోన్లను సీజ్ చేశారు . ఈ ఘటన జరిగిన తర్వాత బాధితు రాలు ఒడిషాకు వెళ్లిపోగా ప్రభుత్వం అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మన్‌కుమార్‌ను విధుల నుంచి తొలగించింది.

# ఏకంగా హవాలా డబ్బునే ఎత్తుకెళ్లిన దుండగులు




**శ్రీ సత్య సాయి జిల్లా, డిసెంబర్ 8:** సూరత్ నుంచి బెంగుళూరు తరలిస్తున్న హవాలా డబ్బునే ఎత్తుకెళ్లిపోయారు దుండగులు. జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. సూరత్ నుంచి ఇద్దరు వ్యక్తులు నాలుగు కోట్ల 20 లక్షల రూపాయలను బెంగళూరుకు తరలిస్తున్నారు. అయితే హవాలా డబ్బు తరలిస్తున్న ఇన్నోవా కారును దుండగులు అడ్డగించారు. డబ్బును తరలిస్తున్న కారును.. మరో నాలుగు కార్లతో వెంబడించిన దుండగులు.. పెనుకొండ దగ్గర కారును అడ్డగించారు. ఆపై కారుతో సహా సూరత్ నుంచి వచ్చిన వ్యక్తులను కిడ్నాప్ చేశారు.అనంతరం ఓ చోట కారు ఆపి మూడు కోట్ల రూపాయలు దుండగులు ఎత్తుకెళ్లారు. అయితే కారు సీటు కింద ప్రత్యేక అరలలో ఉన్న కోటి 20 లక్షల రూపాయలను తీసుకెళ్లటం కుదరక అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా.. బెంగళూరు జాతీయ రహదారిపై హవాలా డబ్బు తరలిస్తున్న కారును దుండగులు అడ్డగించిన దృశ్యాలు వెనుక వస్తున్న కారు డాష్ కెమెరాలో రికార్డు అయ్యాయి. ఈ క్రమంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన కారు యజమాని ఈ విషయాన్ని పెనుకొండ దగ్గర చెక్‌పోస్ట్‌లో ఓసీఐకు తెలియజేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇచ్చిన సమాచారంతో గాలిస్తుండగా... సూరత్ నుంచి డబ్బు తరలిస్తున్న ఇన్నోవా కారు పోలీసుల కంటబడింది. వెంటనే వారిని పట్టుకుని నిలదీశారు. అసలు విషయాన్ని సూరత్ నుంచి వచ్చిన వ్యక్తులు.. పోలీసులకు తెలిపారు.తమను నాలుగు కార్లలో వచ్చిన కొంతమంది దుండగులు కిడ్నాప్ చేసి... మూడు కోట్లు ఎత్తుకెళ్లినట్లు చెప్పారు. అయితే కారు సీటు కింద హవాలా డబ్బు తరలించేందుకు ప్రత్యేక అరలు ఏర్పాట్లు చేసుకున్న దృశ్యాలు చూసి పోలీసులు షాక్ అయ్యారు. ఆపై ప్రత్యేక అరలో దాచిన కోటి 20 లక్షల రూపాయలను పెనుకొండ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మూడు కోట్లతో నాలుగు కార్లలో పరారైన దుండగుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# ఇసుక స్కాం కేసు సుప్రీంలో కీలక పరిణామం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 8:** మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో జరిగిన ఇసుక కుంభకోణం కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎన్జీటీ విధించిన రూ.18 కోట్ల జరిమానాపై జేపీ వెంచర్స్ ఈరోజు (సోమవారం) సుప్రీంలో ఐఏ దాఖలు చేసింది. ఎన్జీటీ విధించిన జరిమానాను తాము చెల్లించాల్సిన అవసరం లేదంటూ సుప్రీంలో జేపీ వెంచర్స్ వాదనలు వినిపించింది. ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు తీసుకున్నది ప్రభుత్వమే కాబట్టి తాము జరిమానా ఎందుకు చెల్లించాలని వాదించింది.కాగా.. చిత్తూరు జిల్లాలోని ఆరణీయార్ నదీ పరీవాహక ప్రాంతాల్లో బి-2 కేటగిరీలో 18 రీచ్‌లలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపినందుకు జేపీ వెంచర్స్‌కు ఎన్జీటీ రూ.18కోట్లు జరిమానా విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎన్జీటీ తీర్పుపై సుప్రీంను జేపీ వెంచర్స్ ఆశ్రయించింది. ఎన్జీటీ విధించిన జరిమానాను సుప్రీంకోర్టులో డిపాజిట్ చేయాలని జేపీ వెంచర్స్‌కు ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే సుప్రీం ఆదేశాలలో సవరణ కోరుతూ తాజాగా జేపీ వెంచర్స్ ఐఏను దాఖలు చేసింది.ఈసీలు ప్రభుత్వమే తీసుకుందని, తాము తవ్వకాలు మాత్రమే చేపట్టినందున జరిమానా ప్రభుత్వమే చెల్లించాలని జేపీ వెంచర్స్ సుప్రీంకు తెలియజేసింది. ఇప్పటి వరకూ ఈ వాదనను ఎక్కడా వినిపించకుండా కొత్తగా తెరపైకి జేపీ వెంచర్స్ తీసుకొచ్చింది. జేపీ వెంచర్స్ వాదనలకు సమాధానం ఇవ్వాలని ఏపీ ప్రభుత్వానికి సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# 350కు పైగా విమానాలు రద్దు ఏడో రోజుకు 'ఇండిగో' సంక్షోభం

దేశవ్యాప్తంగా ఇండిగో విమాన సేవల్లో అంతరాయం ఏడో రోజూ కొనసాగుతోంది. ఆదివారంతో పోలిస్తే మెరుగుపడినప్పటికీ సోమవారం 350కు పైగా విమాన సేవలను రద్దు చేసినట్లు ఇండిగో ప్రకటించింది. మరోవైపు ఈ సంక్షోభంపై వాదనలు వినేందుకు సుప్రీం కోర్టు నిరాకరించగా, ఢిల్లీ హైకోర్టు అంగీకరించింది. సోమవారం ఉదయానికి ఢిల్లీలో 134, బెంగళూరులో 127, చెన్నైలో 71, అహ్మదాబాద్ విమానాశ్రయంలో 20 విమానాలను రద్దు చేసినట్లు తెలుస్తోంది. ముంబయి, కోల్‌కతా, హైదరాబాద్ విమానాశ్రయాల్లోనూ రద్దులు కొనసాగుతున్నాయి. అయితే శనివారం వెయ్యికి పైగా విమానాలు రద్దయ్యాయి. పైలట్‌లకు వారాంతపు విశ్రాంతికి సంబంధించిన ఎఫ్?డీటీఎల్ నిబంధనను డీజీసీఏ తాత్కాలికంగా నిలిపివేయడంతో ఆదివారం పరిస్థితి మెరుగుపడింది. ఆదివారం 650 విమానాలు రద్దయ్యాయి. అటు ఎయిర్‌పోర్టుల్లో ఇండిగో పర్ఫార్మెన్స్ కూడా పెరిగినట్లు గణాంకాలు విడులయ్యాయి. కాగా రద్దు చేసిన విమానాలకు గానూ ఆదివారం రాత్రి నాటికి రూ.610 కోట్ల రూపాయలను వినియోగదారులకు ఇండిగో రీఫండ్ చేసింది. ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికుల నుంచి వేరు చేసిన 3వేలకు పైగా బ్యాగేజీలను దేశవ్యాప్తంగా ఉన్న ప్రయాణికులకు డెలివరీ చేసింది. సుప్రీం కోర్టులో నిరాకరణ, ఢిల్లీ హైకోర్టు వాదనలకు అంగీకారం మరోవైపు ఇండిగో విమానాల రద్దు విషయంలో అత్యవసరంగా వాదనలు వినేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. కేంద్రం పరిస్థితిని గమనించి, తగిన చర్యలు




తీసుకొంటోందని పేర్కొంది. అయితే, ఇండిగో విమానాల రద్దుపై వాదనలు వినేందుకు ఢిల్లీ హైకోర్టు అంగీకరించింది. ఇండిగో బాధితులకు సాయం చేసేలా కేంద్రానికి మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషన్ దాఖలు అయ్యింది. దీనిపై వాదనలు వినేందుకు ఢిల్లీ హైకోర్టు అంగీకరించింది. డిసెంబర్ 10న విచారణ జరపనుంది. ఢిల్లీ ఎయిర్?పోర్ట్ అడ్వైజరీ జారీ ఇండిగో విమాన సర్వీసుల్లో సమస్యలు కొనసాగవచ్చునని ఢిల్లీ ఎయిర్‌పోర్టు పేర్కొంది. సోమవారం ఈ మేరకు ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేసింది. అంతరాయాలు కొనసాగుతాయని, ఎయిర్‌పోర్ట్‌కు వచ్చేముందు ఎప్పటికప్పుడు ఫ్లైట్ స్టేటస్ తనిఖీ చేసుకోవాలని ప్రయాణికులకు సూచించింది. అంతరాయాల సంఖ్యను తగ్గించేందుకు తమ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. ఇదిలా ఉండగా ఇండిగో విమానయాన సంస్థ సర్వీసుల్లో తీవ్ర అంతరాయంపై వివరణ ఇవ్వాలని ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్‌కు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ డీజీసీఏ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అయితే ఈ షోకాజ్ నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు ఇచ్చిన గడువును మరో 24 గంటలకు డీజీసీఏ పొడిగించింది. టికెట్ ధరలపై పరిమితి ఇండిగో సంక్షోభం నేపథ్యంలో ధరలను అదుపు చేసేందుకు ప్రభుత్వం ప్రకటించిన టికెట్? రేట్లను ఎయిర్?ఇండియా సోమవారం అమల్లోకి తీసుకొచ్చింది. ఇది ఎకానమీ క్లాస్ టికెట్లకు వర్తిస్తుందని ఆ సంస్థ తెలిపింది. 'పౌర విమానయాన మంత్రిత్వశాఖ జారీ చేసిన మార్గదర్శకాలను అమలుచేసే క్రమంలో ఎకానమీ క్లాస్ టికెట్ల బేస్ ధరల పరిమితిని అమలుచ స్తున్నాం. మా రిజర్వేషన్ వ్యవస్థలో కొత్త ధరలు అమల్లోకి తీసుకొచ్చాం. ఇక థర్డ్‌పార్టీ బుకింగ్స్ వ్యవస్థల్లో ఇబ్బందులు లేకుండా స్థిరంగా కొనసాగించేందుకు దీనిని దశల వారీగా అమలుచేయాల్సి ఉంటుంది. ఈ మార్పులు జరుగుతున్న సమయంలో ఎవరైనా ఎయిర్‌ఇండియా ఎకానమీ క్లాస్ టికెట్లను నిర్ధరించిన బేస్ ధరల కంటే ఎక్కువకు బుకింగ్ చేసుకుని ఉంటే మొత్తాన్ని చేస్తాం' అని ఎయిర్‌ఇండియా ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

## మావోయిస్టు పార్టీకి మరొక ఎదురు దెబ్బ లొంగిపోయిన అగ్రనేత



**ఛత్తీస్‌గఢ్ డిసెంబరు 8 :** మావోయిస్టు పార్టీకి మరొక ఎదురు దెబ్బ తగిలింది. మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు రామ్‌ధేర్ రాజ్ పోలీసులకు సోమవారం లొంగిపోయారు. రామ్‌ధేర్‌తో పాటు మరో 12మంది సాయుధ నక్సలైట్లు ఛత్తీస్‌గఢ్ పోలీసులకు లొంగిపోయారు. రామ్‌ధేర్ ఎంఎంసీ జోన్‌లో సెక్రటరీగా పని చేస్తున్నారు. ఆయనపై రూ.కోటికి పైగా రివార్డ్ ఉంది. రామ్‌ధేర్ కీలక నక్సలైట్ దాడుల్లో పాల్గొన్నారు. రామ్‌ధేర్ రాజ్ ఛత్తీస్‌గఢ్‌లోని నందగావ్‌లోని సీఎం విష?దేవ్ సాయి ముందు లొంగిపోయారు. లొంగిపోయిన నక్సలైట్లలో ఆరుగురు మహిళలు కూడా ఉన్నారు.కాగా, మావోయిస్టుల చర్యలను కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మావోయిస్టుల చర్యలను కేంద్ర బలగాలు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నాయి. ఇటీవల ఏపీలోని మారేడుమిల్లిలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా మ ృతిచెందారు. హిడ్మాతో పాటు పలువురు మావోయిస్టు కీలక నేతలు ఎన్‌కౌంటర్ అయ్యారు. భద్రత బలగాల చర్యలను మావోయిస్టు పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ క్రమంలోనే రామ్‌ధేర్‌తో పాటు పలువురు నక్సలైట్లు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయినట్లు సమాచారం.

## థాయ్‌లాండ్-కంబోడియా సరిహద్దుల్లో మళ్లీ ఘర్షణలు థాయ్ సైనికుడు మృతి



**థాయ్‌లాండ్-కంబోడియా :** సరిహద్దులో మరోసారి ఘర్షణలు భగ్గుమన్నాయి. ఉబోన్ రాట్చథాని ప్రావిన్స్‌లో థాయ్ దళాలపై కంబోడియా దళాలు కాల్పులు జరిపారు. దీంతో థాయ్ సైన్యం వైమానిక దాడులకు దిగింది. కంబోడియా పోస్టులు, ఆయుధ డిపోలే లక్ష్యంగా బాంబుల వర్షం కురిపించారు. ఈ క్రమంలో సరిహద్దుల్లో మరోసారి ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో ఓ థాయ్ సైనికుడు మృతి చెందినట్లు థాయ్ సైన్యం వెల్లడించింది. ఈ ఘర్షణలకు సంబంధించి ఇరుపక్షాలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నాయి. కంబోడియా సైన్యం తొలుత దాడులను మొదలు పెట్టినట్లు థాయ్ అధికారులు చెబుతుండగా.. ఈ వాదనను కంబోడియా ఖండించింది. థాయ్ దళాలే తొలుత కాల్పులు జరిపినట్లు కంబోడియా రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది.కాగా, ఈ ఏడాది జులైలో థాయ్‌లాండ్, కంబోడియా మధ్య ఘర్షణలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. సరిహద్దుల పొడవున అనేక ప్రాంతాల్లో ఇరుదేశాలకు చెందిన సైనికుల మధ్య భీకర ఘర్షణలు చెలరేగాయి. ఈ ఘర్షణలలో సైనికులతోపాటూ పౌరులు కూడా మరణించారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చడంతో ట్రంప్ రంగంలోకి దిగారు. కౌలాలంపుర్‌లో ఇరు దేశాల మధ్య సంధి కుదిర్చారు. ట్రంప్ సమక్షంలో థాయ్‌లాండ్-కంబోడియా దేశాలు శాంతి ఒప్పందంపై సంతకాలు చేశాయి. దీంతో సరిహద్దుల్లో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. అయితే, ఐదు నెలల్లోనే మళ్లీ అక్కడ ఘర్షణలు చెలరేగడం ఆందోళన కలిగిస్తోంది.

## పుదుచ్చేరిలో విజయ్ బహిరంగ సభకు అనుమతి



**పుదుచ్చేరి :** టీవీకే పార్టీ చీఫ్ విజయ్ నిర్వహించతలపెట్టిన బహిరంగ సభకు అక్కడి పోలీసులు అనుమతి మంజూరు చేశారు. (మంగళవారం) ఉప్పాలం లోని ఎక్స్‌పో గ్రౌండ్ లో సభ జరగనుంది. అయితే పుదుచ్చేరి పోలీసులు సభకు అనుమతి ఇచ్చినా.. కరూర్ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కొన్ని షరతులు విధించారు.పోలీసులు విధించిన షరతుల మేరకు విజయ్ సభా వేదికపై నుంచి కాకుండా ప్రచారం రథంపై నుంచే మాట్లాడనున్నారు. సభకు 5 వేల మందికి మించి హాజరు కాకూడదు. చిన్నారులు, గర్భిణి మహిళలు, వృద్ధులను ఈ సభకు అనుమతించకూడదు. ఈ నిబంధన మేరకు పార్టీ 5 వేల మందికి మాత్రమే ఎంట్రీ పాసులు ఇవ్వాలి. పాసులు ఉన్నవాళ్లు మాత్రమే సభకు రావాలి. ఈ షరతుల నేపథ్యంలో పుదుచ్చేరి సమీపంలోని తమిళనాడు జిల్లాలకు చెందిన వారు సభకు రావద్దని టీవీకే కోరింది.సభా నిర్వాహకులు వెల్లడించిన వివరాల ప్రకారం.. విజయ్ ప్రచార రథం సోమవారం రాత్రి పుదుచ్చేరికి చేరుకోనుంది. విజయ్ మంగళవారం ఉదయం 11 గంటలకు కారులో సభాస్థలికి చేరుకుంటారు. సభకు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అనుమతి ఉంది. విజయ్ మధ్యాహ్నం 12 గంటలకు ప్రసంగం మొదలుపెట్టనున్నారు.

## కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు



**కర్ణాటక :** ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది . 2023లో వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె శంకర అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌కు సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యను ఆదేశిస్తూ కోర్టు ఇవాళ నోటీసులు జారీచేసింది.కాగా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధన ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషనర్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు ఇవాళ సిద్ధరామయ్యకు నోటీసులు జారీచేసింది.ఒకవైపు కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలు తీవ్ర స్థాయిలో చక్కర్లు కొడుతున్న వేళ సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశమైంది. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో డీకే శివకుమార్‌కు ఆర్థిక నేరాల విభాగం () జారీచేసింది. ఆర్థిక విషయాలు, లావాదేవీలపై శివకుమార్ వివరణ కోరుతూ నోటీసులు ఇచ్చింది.

# ఆమెను మెంటల్ హాస్పిటల్ చేర్పించండి



**కర్ణాటక :** పంజాబ్‌కు చెందిన పీసీసీ మాజీ అధ్యక్షుడు నవజ్యోత్ సింగ్ సిద్ధూ భార్య నవజ్యోత్ కౌర్ చేసిన వ్యాఖ్యలపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సోమవారం స్పందించారు. ముఖ్యమంత్రి పదవి కోసం రూ.500 కోట్లు ఇవ్వాలంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ అంశంపై డీకే స్పందిస్తూ 'ఆమెను మంచి మానసిక ఆసుపత్రిలో చేర్చాలి' అన్నారు. డీకే శివకుమార్ సోమవారం కర్ణాటక గవర్నర్ గులాబ్ చంద్ కటారియాను కలిశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేశారా? అని ప్రశ్నించగా.. అందులో ఏమాత్రం నిజం లేదన్నారు. రూ.500 కోట్ల సూట్‌కేస్ ఇచ్చినవారు మాత్రమే సీఎం అవుతారనడంలో అర్థం లేదన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలల్లో నిజం లేదన్నారు. 2027 ఎన్నికలక ముందు కాంగ్రెస్ తనను పంజాబ్‌లో పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తే తన భర్త తిరిగి క్రియాశీల రాజకీయాల్లోకి వస్తాడని నవజ్యోత్ కౌర్ పేర్కొన్నారు. పంజాబ్‌ను బంగారు రాష్ట్రంగా తీర్చిదిద్దగలరని ఆమె శాభావం వ్యక్తం చేశారు. తాము ఎల్లప్పుడూ పంజాబ్ గురించే మాట్లాడుతామన్నారు. కానీ, ముఖ్యమంత్రి పదవిలో కూర్చునేందుకు తమ వద్ద రూ.500 కోట్లు లేవు అన్నారు. పంజాబ్ కాంగ్రెస్?లో ఐదుగురు నేతలు సీఎం పదవిని ఆశిస్తున్నారని.. వారంతా సిద్ధూను ముందుకు రానివ్వడం లేదని ఆమె విమర్శించారు. ఆమె వ్యాఖ్యలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. ఆ తర్వాత ఆమె స్పందిస్తూ తన వ్యాఖ్యలను వక్రీకరించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఎవరి నుంచి ఏమీ ఆశించలేదంటూ చెప్పుకొచ్చారు.

# చర్చ ఏదైనా నెహ్రూ పేరు ప్రస్తావిస్తూనే ఉన్నారు



న్యూఢిల్లీ: వందేమాతరం గీతానికి కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చి జాతీయగీతం చేసిందని లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ లీడర్ గౌరవ్ గొగోయ్ అన్నారు. వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారంనాడు లోక్‌సభలో జరిగిన ప్రత్యేక చర్చలో ఆయన పాల్గొన్నారు. పండిట్ నెహ్రూపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన విమర్శలకు స్పందిస్తూ.. చర్చ ఏదైనా నెహ్రూ పేరు వాడకుండా మోదీ ప్రసంగం ఉండటం లేదన్నారు.'వందేమాతరం గీతానికి కాంగ్రెస్ సపోర్ట్ చేసింది. ఎంతో ప్రాధాన్యతనిచ్చి జాతీయగీతం చేసింది. ప్రధాని ప్రతి డిబేట్‌లోనూ నెహ్రూ పేరు, కాంగ్రెస్ పేరు వాడుకుంటారు. ఆపరేష్ సింధూర్‌పై చర్చలో పండిట్ నెహ్రూ పేరును 14 సార్లు, కాంగ్రెస్ పేరు 50 సార్లు వాడారు. 75వ రాజ్యాంగ దినోత్సవంలో నెహ్రూ పేరు 15 సార్లు, కాంగ్రెస్ పేరు 26 సార్లు వాడారు. 2022లో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో నెహ్రూ పేరు 20 సార్లు ఉపయోగించారు. మోదీకి, ఆయన టీమ్‌కు నేను ఒకటి చెప్పదలచుకున్నాను. మీరెంత కష్టపడినా సరే పండిట్ నెహ్రూజీ దేశానికి అందించిన సేవలపై ఎలాంటి మరక అంటదు' అని గౌరవ్ గొగోయ్ అన్నారు.ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారని, వాటి గురించి ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడరని, ఢిల్లీ పేలుళ్ల ప్రస్తావనే లేదని, ఢిల్లీ అయినా పహల్గాం అయినా ప్రజలను రక్షించే పరిస్థితిలో మనం లేమని గొగోయ్ విమర్శించారు. దేశవ్యాప్తంగా విమానాల రద్దుతో రోజుల తరబడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, దీనిపై పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఈ సభ ద్వారా ప్రజలకు పరిస్థితిని వివరించాలని కోరారు. ప్రయాణికుల్లో అనేక మంది డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని, కొందరి ఇళ్లల్లో పెళ్లిళ్లు ఉన్నాయని, వ ృద్ధులైన బంధువులను చూసేందుకు వెళ్తున్న వారున్నారని, జనం డబ్బులు నష్టపోతున్నారని, విమానాశ్రయాల్లో ఎక్కడ చూసిన ఈ అలజడే కనిపిస్తోందని అన్నారు.దీనికి ముందు, వందేమాతరం గీతంపై చర్చ సందర్భంగా కాంగ్రెస్, నెహ్రూపై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. జాతీయ గీతం విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజీపడితే, మాజీ ప్రధాని నెహ్రూ వందేమాతర గీతంలోని కొన్ని భాగాలు ముస్లింలకు నచ్చకపోవ చ్చంటూ సుభాష్ చంద్రబోస్‌కు లేఖ రాశారని చెప్పారు. వందే మాత గీతాన్ని సమీక్షించాలని కోరారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలీగ్‌కు దాసోహం అనడం, వందేమాతర గీతాన్ని ముక్కలు చేయాలని నిర?యించడం దురద ృష్టకరమని విమర్శించారు.

# ఇండిగో సంక్షోభం లోక్‌సభలో ప్రభుత్వ వివరణ కోరిన విపక్షాలు





**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఇండిగో విమానాలు రద్దు అవుతున్న విషయం తెలిసిందే. ఆ సంక్షోభం ఇవాళ ఏడో రోజుకు చేరుకున్నది. వేలాది సంఖ్యలో విమానాలు రద్దు అయ్యాయి. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా, జైపూర్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో విమానాలు రద్దు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ అంశంపై పార్లమెంట్‌లో విపక్షాలు లేవనెత్తాయి. ఇండిగో సమస్యపై ప్రభుత్వం ఏం చేస్తుందో దేశ ప్రజలకు చెప్పాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. పౌరవిమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు .. ఇండిగో సంక్షోభంపై ప్రకటన చేయనున్నట్లు స్పీకర్ ఓం బిర్లా పేర్కొన్నారు. సోమవారం లేదా మంగళవారం ఆ ప్రకటన ఉంటుందన్నారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తర్వాత కాంగ్రెస్ డిప్యూటీ నేత గౌరవ్ గగోయ్ మాట్లాడుతూ.. పౌర విమానయాన శాఖ ఇండిగో సంక్షోభం గురించి వివరించాలన్నారు. చాలా రోజుల నుంచి విమానాశ్రయాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. డయాలసిస్ పేషెంట్లు, పెండ్లిళ్లకు వెళ్లేవారు, వ ృద్ధులు.. ఎంతో మంది విమానాశ్రయాల్లో చిక్కుకుపో తున్నట్లు చెప్పారు. హవాయి చెప్పులు ధరించే వాళ్లు కూడా విమానాల్లో వెళ్తున్నారని అంటారని, కానీ ఇప్పుడు విమాన టికెట్ ధరలు టికెట్‌పై 20 వేలు పెరిగినట్లు ఆయన తెలిపారు. ఎయిర్‌పో ర్టుల్లో కాఫీ రూ.250కి అమ్ముతున్నారని, విమా నాలు ఆలస్యంగా నడుస్తున్నాయని కాంగ్రెస్ నేత గగోయ్ చెప్పారు. అయితే ఈ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పాలని ఆయన అడిగారు.బెంగుళూరు, ఢిల్లీ నుంచి ఇవాళ సుమారు 250 ఇండిగో విమానాలను రద్దు చేశారు

# లైవ్ స్క్రీన్‌లో కనిపించేందుకు కొందరు ఎంపీల ఆరాటం




**న్యూఢిల్లీ:** పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా లైవ్ టీవీ స్క్రీన్‌లో కనిపించేందుకు కొందరు ఎంపీలు ప్రయత్నించారు. ప్రసంగించే ఎంపీల వెనుక ఉన్న సీట్లలోకి వారు మారారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. పార్లమెంటు శీతాకాల సమావేశాల ఐదవ రోజు సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు రుచి వీరా, కృష్ణ దేవి శివశంకర్ పటేల్ టీవీ వీక్షకుల దృష్టిని ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. సభలో చర్చల సమయంలో వీరిద్దరూ మాట్లాడలేదు. అయితే ఇతర ఎంపీల ప్రసంగాల్లో వారు కనిపించారు. ప్రత్యక్ష ప్రసారాల సమయంలో కెమెరా ఫ్రేమ్‌లో కనిపించేందుకు ఆ ఎంపీలు పదే పదే సీట్లు మారారు.కాగా, రాజ్యసభలో కూడా ఇలాగే జరిగింది. ఎంతో ప్రాధాన్యతనిచ్చి జాతీయగీతం చేసింది. ప్రధాని ప్రతి డిబేట్‌లోనూ నెహ్రూ పేరు, కాంగ్రెస్ పేరు వాడుకుంటారు. ఆపరేష్ సింధూర్‌పై చర్చలో పండిట్ నెహ్రూ పేరును 14 సార్లు, కాంగ్రెస్ పేరు 50 సార్లు వాడారు.ప్రసంగిచే ఎంపీల వెనుక సీట్లలో కొందరు సభ్యులు సర్దుకుని కూర్చుకు న్నారు. ఈ వీడియో క్లిప్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వ్యక్తి షేర్ చేశాడు. 'ఎంపీలు ఇప్పుడు స్క్రీన్ టైమ్ కోసం కూడా పోటీ పడుతున్నారా?' అని ప్రశ్నించాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడి యాలో వైరల్ అయ్యింది. నెటిజన్లు పలు కామెంట్లు చేశారు

# ఒక వ్యక్తినే టార్గెట్ చేయడం పద్ధతి కాదు: రవిశాస్త్రి



సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో టీమిండియా సొంతం చేసుకుంది. టెస్టు సిరీస్‌లో మాత్రం క్లీన్‌స్వీప్ అయింది. ఈ ఓటమిపై రకరకాల విమర్శలు ఇప్పటికీ వస్తూనే ఉన్నాయి. కొంతమంది ఓటమికి కారణమని హెడ్ కోచ్ గంభీర్ నిర్ణయాలని.. అతడిని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో క్రికెట్ దిగ్గజం రవిశాస్త్రి ఈ విషయంపై కీలక వ్యాఖ్యలు చేశారు.'ఇలాంటి ఫలితాలు వచ్చినప్పుడు ఆటగాళ్లది కూడా బాధ్యతే అని గుర్తించాలి. కేవలం ఒక వ్యక్తిని టార్గెట్ చేయడం పద్ధతి కాదు. నా విషయంలోనూ ఇలాగే జరిగింది. అందుకే నేను ఆ అనుభవంతో మాట్లాడుతున్నా. అందుకే ఓటమికి ఆటగాళ్లు కూడా బాధ్యత తీసుకోవాలి. వైఫల్యాన్ని వారు కూడా అంగీకరించాలి. టీమ్ మేనేజ్‌మెంట్ నుంచి ఆటగాళ్ల వరకు ఒక్కరిని మాత్రమే బాధ్యులను చేయకూడదు. సౌతాఫ్రికా.. భారత్‌ను ఓడించింది.. అంతే కానీ ఏ ఒక్క సౌతాఫ్రికా ఆటగాడు భారత్‌ను ఓడించలేదు. దక్షిణాఫ్రికా జట్టు బాగా ఆడింది. మనం ఆడామా?' అని రవిశాస్త్రి ప్రశ్నించాడు.భారత గడ్డపై సౌతాఫ్రికా దాదాపు 25 ఏళ్ల తర్వాత టెస్ట్ సిరీస్ నెగ్గింది. 1999-2000 సంవత్సరంలో సౌతాఫ్రికా జట్టు రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. అప్పుడు కూడా టీమిండియా.. ప్రొటీస్ చేతిలో వైట్ వాష్ అయింది. అయితే గంభీర్( ప్రధాన కోచ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మిశ్రమ ఫలితాలు వస్తున్నాయి. సొంతగడ్డపై టీమిండియా.. న్యూజిలాండ్, సౌతాఫ్రికా చేతిలో వైట్ వాష్ అయింది. ఆసీస్ టూర్‌లో సిరీస్ కోల్పోయింది. ఇంగ్లండ్ సిరీస్‌ను సమం చేసుకుంది. అయితే వైట్‌బాల్ క్రికెట్‌లో మాత్రం టీమిండియా మంచి ప్రదర్శనలే చేస్తుంది.

# భారతదేశంలో నోట్లను రద్దు చేసే నిర్ణయం ఎవరు తీసుకుంటారు



ఏ దేశానికైనా డీమోనిటైజేషన్ ఒక పెద్ద నిర్ణయం. కానీ ఈ నిర్ణయం తీసుకోవడానికి ఎవరు బాధ్యత వహిస్తారో మీకు తెలుసా? మన భారతదేశంలో చూస్తే ఇటీవల కొన్ని పెద్ద నోట్లు రద్దయిన విషయం తెలిసిందే. మరి ఈ నోట్లను ఎవరు రద్దు చేస్తారు? నోట్లను రద్దు చేసే నిర్ణయం ఎవరికి ఉంటుంది..? పూర్తి వివరాలు తెలుసుకుందాం.నోట్ల రద్దు:పాత కరెన్సీ నోట్లను ఉపసంహరించుకోవడం, కొత్త నోట్లను ప్రవేశపెట్టడం అనేది ఏ దేశం అయినా తీసుకోగల అతిపెద్ద ఆర్థిక నిర్ణయాలలో ఒకటి. కానీ భారతదేశంలో ఇంత ముఖ్యమైన నిర్ణయం ఎవరు తీసుకుంటారనే ప్రశ్న తలెత్తుతుంది? నోట్ల రద్దు వెనుక అనుసరించిన ప్రక్రియ ఏమిటి?భారతదేశంలో కరెన్సీ నోట్లను రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?:రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీని జారీ చేసి నియంత్రిస్తుండగా, నోట్లను రద్దు చేసే అంతిమ అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం.. ప్రభుత్వం చట్టబద్ధమైన కరెన్సీగా ఉన్న ఏదైనా కరెన్సీని రద్దు చేయవచ్చు. నవంబర్ 8, 2016న ఇదే జరిగింది. రూ.500, రూ.1000 నోట్లను రాత్రికి రాత్రే రద్దు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే.
ఈ మొత్తం ప్రక్రియలో ఆర్‌బిఐ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. దేశ ద్రవ్య అధికారంగా, ఇది ప్రభుత్వానికి సాంకేతిక, ఆర్థిక, కార్యాచరణ ఇన్‌పుట్‌లను అందిస్తుంది. కొత్త నోట్లు చెలామణికి సిద్ధంగా ఉన్నాయని ఆర్‌బిఐ నిర్ధారిస్తుంది. భద్రతా లక్షణాలను అంచనా వేస్తుంది. అలాగే పాత నోట్లను ఉపసంహరించుకోవడం, కొత్త నోట్లను జారీ చేయడం వంటి ప్రధాన లాజిస్టిక్‌లను అమలు చేయడంలో సహాయపడుతుంది. ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది. అలాగే వ్యవస్థ సజావుగా నడుస్తుందని ఆర్‌బిఐ నిర్ధారిస్తుంది.డీమోనిటైజేషన్ ప్రక్రియ ఎలా పనిచేస్తుంది?:2016 డీమోనిటైజేషన్ ప్రక్రియ. ఈ ప్రక్రియ స్పష్టమైన నివేదికను అందిస్తుంది. నల్లధనాన్ని అరికట్టడం, నకిలీ నోట్ల ప్రసరణను ఆపడం లేదా అక్రమ రుణాలను అరికట్టడం వంటి నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి కేంద్ర ప్రభుత్వం ఒక విధాన నిర్ణయంతో ప్రారంభమవుతుంది. నిర్ణయం తీసుకున్న తర్వాత కొత్త కరెన్సీ సరఫరాను అంచనా వేయడానికి, డిజైన్‌ను మెరుగుపరచడానికి, మెరుగైన భద్రతా లక్షణాలను పరీక్షించడానికి ఆర్‌బిఐ ఆర్‌బిఐతో కలిసి పనిచేస్తుంది.ఆ తరువాత ప్రభుత్వం ఆర్బీఐ చట్టంలోని నిబంధనల ప్రకారం.. అధికారిక నోటిఫికేషన్ జారీ చేస్తుంది. ఈ నోటిఫికేషన్ ఒక నిర్దిష్ట తేదీ నుండి పాత నోట్లను చెల్లదని అధికారికంగా ప్రకటిస్తుంది. ఆ తర్వాత అవి చట్టబద్ధంగా చెల్లవు. నోట్ల రద్దు ప్రకటించిన వెంటనే అమలు దశ ప్రారంభమవుతుంది. ఆర్బీఐ బ్యాంకులకు కొత్త కరెన్సీ నోట్లను సరఫరా చేస్తుంది. అదనంగా ఆర్బీఐ నగదు ప్రవాహాన్ని నిర్వహిస్తుంది. నోట్ల రద్దు చేసిన నోట్ల మార్పిడి లేదా డిపాజిట్ కోసం మార్గదర్శకాలను నిర్దేశిస్తుంది. కొత్త నోట్లు చెలామణిలోకి ఎలా వస్తాయి?:పాత నోట్ల ఉపసంహరణతో ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యతను కొనసాగిం చడానికి కొత్త నోట్లను ప్రవేశపెట్టడం చాలా ముఖ్యం అవుతుంది. ఆర్‌బిఐ కొత్త డిజైన్ల నోట్లను జారీ చేస్తుంది. ఈ కొత్త నోట్లు బ్యాంకులు, ఎటిఎంలు, నగదు పంపిణీ పాయింట్ల ద్వారా ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశిస్తాయి.

# 87 ఏళ్ల రికార్డు జాబితాలో ఒకే ఒక్క భారత ప్లేయర్



టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఎన్నో రికార్డులు బ్రేక్ అవుతున్నా.. 87 ఏళ్ల నుంచి ఓ అరుదైన రికార్డును ఎవ్వరూ బద్దలు కొట్టలేకపోయారు. ఆస్ట్రేలియా దిగ్గజం డాన్ బ్రాడ్‌మాన్ నెలకొల్పిన ఈ రికార్డుకు సమీపంలోకి వచ్చింది ఒకే ఒక్క భారత ప్లేయర్. అతడే ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్. సచిన్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గావస్కర్ వంటి దిగ్గజాలు కూడా ఈ రికార్డును అందుకోలేకపోయారు.ఆ రికార్డు ఏంటంటే..?టెస్టు క్రికెట్‌లో వరుసగా ఆరు మ్యాచుల్లో సెంచరీలు చేసిన ఏకైక ప్లేయర్ ఆస్ట్రేలియా లెజెండరీ బ్యాటర్ డాన్ బ్రాడ్‌మాన్. 1937 జనవరి 1న ఇంగ్లండ్‌పై మొదలైన సెంచరీల ప్రవాహం.. 1938 జులై 22 వరకు కొనసాగింది. ఈ 87 ఏళ్లలో మరే ఇతర బ్యాటర్ కూడా వరుసగా ఆరు మ్యాచుల్లో సెంచరీలు చేయలేకపోయారు. అయితే ఈ అరుదైన ఘనతకు అత్యంత చేరువలోకి వచ్చిన ఏకైక భారత ప్లేయర్ గౌతమ్ గంభీర్. 2009-2010 మధ్య కాలంలో గంభీర్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. వరుసగా 5 టెస్టు మ్యాచుల్లో 5 సెంచరీలు చేశాడు. న్యూజిలాండ్, శ్రీలంక జట్లపై ఈ ఘనత సాధించాడు. కాగా ప్రపంచ వ్యాప్తంగా గంభీర్‌తో పాటు జాక్వెస్ కల్లిస్(సౌతాఫ్రికా), మహ్మద్ యూసుఫ్(పాకిస్తాన్) కూడా వరుసగా 5 మ్యాచుల్లో సెంచరీలు చేశారు.

# రోజుకు రూ.222 ఆదాతో చేతికి రూ.11 లక్షలు




పోస్టాఫీసులు అంటే కేవలం ఉత్తరాలు మాత్రమే కాదు.. అద్భుతమైన సేవింగ్ స్కీమ్స్‌కు నిలయం. ఈ మధ్య చాలా మంది పోస్టాఫీస్ పథకాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ప్రభుత్వం హామీ, రిస్క్ లేకుండా మంచి ఆదాయం ఉండడమే దీనికి కారణం. అటువంటి సూపర్ స్కీమ్స్‌లో ఒకటి పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం. ఈ పథకంలో రోజుకు కేవలం రూ.222 పెట్టుబడి పెట్టడం ద్వారా 10 ఏళ్లలోనే ఏకంగా రూ.11 లక్షలకు పైగా నిధిని సృష్టించే అవకాశం ఉంది. ఈ పథకంలో మీ డబ్బు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది.పోస్టాఫీస్ ఆర్‌డి పథకంలో మీరు ప్రతి నెలా ఒక స్థిర మొత్తాన్ని డిపాజిట్ చేయాలి. ఉదాహరణకు.. మీరు రోజుకు రూ.222 ఆదా చేస్తే అది నెలకు రూ.6,660 అవుతుంది. 5 ఏళ్లలో మీరు మొత్తం రూ.3,99,600 జమ చేస్తారు. ఈ మొత్తం ప్రస్తుతం 6.7శాతం వార్షిక వడ్డీని సంపాదిస్తుంది. వడ్డీని ప్రతి మూడు నెలలకు లెక్కించి, ప్రిన్సిపల్ బ్యాలెన్స్‌కు జోడిస్తారు (చక్రవడ్డీ).పోస్టాఫీస్ ఆర్‌డి పథకంలో మీరు ప్రతి నెలా ఒక స్థిర మొత్తాన్ని డిపాజిట్ చేయాలి. ఉదాహరణకు.. మీరు రోజుకు రూ.222 ఆదా చేస్తే అది నెలకు రూ.6,660 అవుతుంది. 5 ఏళ్లలో మీరు మొత్తం రూ.3,99,600 జమ చేస్తారు. ఈ మొత్తం ప్రస్తుతం 6.7శాతం వార్షిక వడ్డీని సంపాదిస్తుంది. వడ్డీని ప్రతి మూడు నెలలకు లెక్కించి, ప్రిన్సిపల్ బ్యాలెన్స్‌కు జోడిస్తారు (చక్రవడ్డీ).5 ఏళ్ల తర్వాత మీకు వడ్డీతో కలిపి రూ.4,75,297 లభిస్తుంది. మీరు ఈ పెట్టుబడిని మరో 5 సంవత్సరాలు కొనసాగిస్తే మీ మొత్తం డిపాజిట్ రూ.7,99,200 అవుతుంది. 10 సంవత్సరాల తర్వాత మీకు లభించే మొత్తం ఆదాయం రూ.11,37,891 వరకు ఉంటుంది. ఈ విధంగా ప్రతిరోజూ చిన్న పొదుపుల నుండి ఇంత పెద్ద నిధిని సృష్టించవచ్చు.5 ఏళ్ల తర్వాత మీకు వడ్డీతో కలిపి రూ.4,75,297 లభిస్తుంది. మీరు ఈ పెట్టుబడిని మరో 5 సంవత్సరాలు కొనసాగిస్తే మీ మొత్తం డిపాజిట్ రూ.7,99,200 అవుతుంది. 10 సంవత్సరాల తర్వాత మీకు లభించే మొత్తం ఆదాయం రూ.11,37,891 వరకు ఉంటుంది. ఈ విధంగా ప్రతిరోజూ చిన్న పొదుపుల నుండి ఇంత పెద్ద నిధిని సృష్టించవచ్చు.ఈ పథకాన్ని ప్రారంభించడానికి మీకు ఎక్కువ డబ్బు అవసరం లేదు. మీరు నెలకు కేవలం రూ.100 తో కూడా ఖాతాను తెరవవచ్చు. చిన్నవారు, వృద్ధులు లేదా వారి పిల్లల తల్లిదండ్రులు సహా ఎవరైనా ఈ పథకంలో చేరడానికి అర్హులు. మీరు ఈ ఖాతాను వ్యక్తిగతంగా లేదా సంయుక్తంగా కూడా ఓపెన్ చేయవచ్చు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా నామినీ వెసులుబాటు కూడా ఉంది.ఈ పథకాన్ని ప్రారంభించడానికి మీకు ఎక్కువ డబ్బు అవసరం లేదు. మీరు నెలకు కేవలం రూ.100 తో కూడా ఖాతాను తెరవవచ్చు. చిన్నవారు, వృద్ధులు లేదా వారి పిల్లల తల్లిదండ్రులు సహా ఎవరైనా ఈ పథకంలో చేరడానికి అర్హులు. మీరు ఈ ఖాతాను వ్యక్తిగతంగా లేదా సంయుక్తంగా కూడా ఓపెన్ చేయవచ్చు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా నామినీ వెసులుబాటు కూడా ఉంది.మీకు ముందుగానే డబ్బు అవసరమైతే, పథకంలో చేరిన 3 సంవత్సరాల తర్వాత మీరు ఖాతాను మూసివేయవచ్చు. అలాగే మీరు ఒక సంవత్సరం పాటు నిరంతరం డిపాజిట్ చేస్తే మీ డిపాజిట్‌లో 50శాతం వరకు రుణం పొందవచ్చు. ఈ రుణంపై వడ్డీ కేవలం 2శాతం మాత్రమే ఉంటుంది. ఇది అవసరమైన సమయాల్లో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.మీకు ముందుగానే డబ్బు అవసరమైతే, పథకంలో చేరిన 3 సంవత్సరాల తర్వాత మీరు ఖాతాను మూసివేయవచ్చు. అలాగే మీరు ఒక సంవత్సరం పాటు నిరంతరం డిపాజిట్ చేస్తే మీ డిపాజిట్‌లో 50శాతం వరకు రుణం పొందవచ్చు. ఈ రుణంపై వడ్డీ కేవలం 2శాతం మాత్రమే ఉంటుంది. ఇది అవసరమైన సమయాల్లో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.ఈ పథకం 5 సంవత్సరాల కాలవ్యవధితో ఉంటుంది. కానీ దానిని మరో 5 సంవత్సరాలు పొడిగించుకునే అవకాశం ఉంది. నెలవారీ మొత్తాన్ని సకాలంలో జమ చేయడం తప్పనిసరి. మీరు వాయిదా మిస్ అయితే నెలకు 1శాతం జరిమానా చెల్లించాలి. వరుసగా నాలుగు వాయిదాలు మిస్ అయితే ఖాతా క్లోజ్ చేస్తారు. ఈ పోస్టాఫీస్ పథకం చిన్న పొదుపులను పెద్ద నిధిగా మార్చడానికి సురక్షితమైన మార్గం.
ఈ పథకం 5 సంవత్సరాల కాలవ్యవధితో ఉంటుంది. కానీ దానిని మరో 5 సంవత్సరాలు పొడిగించుకునే అవకాశం ఉంది. నెలవారీ మొత్తాన్ని సకాలంలో జమ చేయడం తప్పనిసరి. మీరు వాయిదా మిస్ అయితే నెలకు 1శాతం జరిమానా చెల్లించాలి. వరుసగా నాలుగు వాయిదాలు మిస్ అయితే ఖాతా క్లోజ్ చేస్తారు. ఈ పోస్టాఫీస్ పథకం చిన్న పొదుపులను పెద్ద నిధిగా మార్చడానికి సురక్షితమైన మార్గం

# పరుగుల వేటలో రికార్డు వన్డే క్రికెట్‌లో అత్యధిక సింగిల్స్ తీసిన టాప్-5 బ్యాట్స్‌మెన్ వీళ్లే



భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత్ 2-1తో గెలుచుకుంది. ఈ సిరీస్‌లో స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఆటతీరు అద్భుతంగా ఉంది. వన్డే క్రికెట్‌లో పరుగులను వేగంగా పెంచడానికి సింగిల్స్ ద్వారా స్ట్రైక్ రొటేట్ చేయడం చాలా ముఖ్యం. ఎందుకంటే వన్డే ఫార్మాట్‌లో బ్యాట్స్‌మెన్ తమ కెరీర్‌లో దాదాపు మూడింట ఒక వంతు కంటే ఎక్కువ పరుగులను సింగిల్స్ తీయడం ద్వారానే సాధించారు. కోహ్లీ వంటి ఆటగాళ్లు సింగిల్స్‌తో తమ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లడానికి ఇష్టపడతారు. అయితే ఆశ్చర్యకరంగా ఈ టాప్-5 జాబితాలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరు లేదు. వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక సింగిల్స్ తీసుకున్న టాప్-5 బ్యాట్స్‌మెన్ల వివరాలు ఇక్కడ ఉన్నాయి.

**1. విరాట్ కోహ్లీ (భారత్)**

టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక సింగిల్స్ తీసిన ఆటగాడిగా అగ్రస్థానంలో ఉన్నాడు. అతని అద్భుతమైన ఫిట్‌నెస్ కారణంగా వికెట్ల మధ్య వేగంగా పరుగెత్తడం, స్ట్రైక్ రొటేట్ చేయడం కోహ్లీ ప్రత్యేకత. కోహ్లీ ఇప్పటివరకు 294 ఇన్నింగ్స్‌లలో 59.15 సగటుతో 14,492 పరుగులు సాధించాడు. వీటిలో కోహ్లీ ఏకంగా 5,992 సింగిల్స్‌ను పూర్తి చేశాడు.తద్వారా సింగిల్స్ ద్వారానే దాదాపు ఆరు వేల పరుగులు సాధించిన అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు.

**2. కుమార్ సంగక్కర (శ్రీలంక)**

ఈ జాబితాలో రెండో స్థానంలో శ్రీలంక మాజీ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ కుమార్ సంగక్కర ఉన్నాడు. తన కెరీర్ పొడవునా స్థిరమైన ఆటతీరును ప్రదర్శించిన సంగక్కర, అత్యధిక సింగిల్స్ తీసిన ఆటగాళ్లలో ఒకరిగా నిలిచాడు. సంగక్కర తన 358 ఇన్నింగ్స్‌లలో 44.56 సగటుతో మొత్తం 13,681 పరుగులు సాధించాడు. ఇందులో ఆయన ఖాతాలో 5,503 సింగిల్స్ ఉన్నాయి.

**3. మహేళ జయవర్ధనే (శ్రీలంక)**

శ్రీలంక మాజీ కెప్టెన్ మహేళ జయవర్ధనే ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. మైదానంలో నిలకడగా పరుగులు రాబట్టే జయవర్ధనే, సింగిల్స్ తీసుకోవడంలోనూ ముందున్నాడు. జయవర్ధనే 357 ఇన్నింగ్స్‌లలో 36.07 సగటుతో 11,112 పరుగులు చేయగా, అందులో 4,789 సింగిల్స్ ఉన్నాయి. ఈ విధంగా టాప్-3 జాబితాలో ఇద్దరు శ్రీలంక దిగ్గజాలు ఉండటం విశేషం.

**4. మహేంద్ర సింగ్ ధోని (భారత్)**

టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని ఈ జాబితాలో నాలుగో స్థానంలో ఉన్నాడు. ధోని అద్భుతమైన రన్నింగ్ స్కిల్స్, మ్యాచ్‌ను ఫినిష్ చేయడంలో అతని నైపుణ్యం సింగిల్స్ రికార్డులో కూడా ప్రతిబింబిస్తుంది. ధోని తన 297 ఇన్నింగ్స్‌లలో 51.54 సగటుతో 10,773 పరుగులు సాధించాడు. వీటిలో ధోని తీసిన సింగిల్స్ సంఖ్య 4,470.

**5. రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా)**

ఆస్ట్రేలియా అత్యంత విజయవంతమైన మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ ఈ టాప్-5 జాబితాను పూర్తి చేశాడు. పాంటింగ్ తన 281 ఇన్నింగ్స్‌లలో 44.17 సగటుతో 10,690 పరుగులు చేయగా, అందులో 3,916 సింగిల్స్ తీశాడు. జట్టుకు సుదీర్ఘకాలం నాయకత్వం వహించిన పాంటింగ్, ఇన్నింగ్స్‌ను నిర్మించడంలో సింగిల్స్‌కు ఎంత ప్రాధాన్యత ఇచ్చేవారో ఈ రికార్డు నిరూపిస్తుంది.

# నష్టాలతో ప్రారంభమైన సూచీలు




డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి రోజు రోజుకూ క్షీణిస్తుండడంతో దిగుమతులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలో మదుపర్లు ఆందోళన చెందుతున్నారు. రూపాయి క్షీణిస్తుండడం స్టాక్ మార్కెట్లపై నెగిటివ్ ప్రభావం చూపుతోంది. దీంతో ఈ వారాన్ని దేశీయ సూచీలు నష్టాలతో ప్రారంభించాయి. అలాగే అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు కూడా ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలకు కారణంగా కనబడుతున్నాయి. గత సెషన్ ముగింపు (85, 712)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 100 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత కిందకు దిగజారింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 69 పాయింట్ల నష్టంతో 26, 116 వద్ద కొనసాగుతోంది సెన్సెక్స్‌లో హెచ్‌ఎఫ్‌సీఎల్, ఎమ్‌సీఎక్స్ ఇండియా, అంబర్ ఎంటర్‌ప్రైజెస్, దాల్మియా భారత్, టెక్ మహీంద్రా మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి (). కేన్స్ టెక్నాలజీస్, గోద్రేజ్ ప్రాపర్టీస్, హీరో మోటోకార్ప్, ప్రెస్టీజ్ ఎస్టేట్, మాజగాన్ డాక్ మొదలైన షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి.పోల్చుకుంటే రూపాయి బ్యాంక్ నిఫ్టీ 200 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. నిఫ్టీ మిడ్ క్యాపోల్చుకుంటే రూపాయ్ ఇండెక్స్ 42 పాయింట్ల నష్టంతో ఉంది. మారకం విలువ 90.08గా ఉంది.

మంగళవారం,
డిసెంబర్ 09, 2025
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక




# శింబు, ధృవ్ రిజెక్ట్ చేసిన కథకు ఓకే చెప్పిన స్టార్ హీరో!




శింబు, ధృవ్? రిజెక్ట్? చేసిన కథకు ఓకే చెప్పిన స్టార్? హీరో!
కోలీవుడ్ సినిమా చరిత్రలో ఒక దర్శకుడు, ఒక అగ్ర కథానాయకుడు, ఒక అద్భుతమైన నటి కలిసి పనిచేయబోతున్నారనే వార్త వస్తే, ఆ అంచనాలు ఎలా ఉంటాయో ఊహించవచ్చు. అలాంటిదే ఒక ఊహాజనిత ప్రాజెక్ట్ గురించి అనేక సంవత్సరాలుగా చర్చ జరుగుతోంది. ప్రముఖ దర్శకుడు మణిరత్నం డైరెక్షన్లో విజయ్ సేతుపతి, సాయి పల్లవి కలిసి పనిచేయబోతున్నారనే వార్త బలంగా వినిపిస్తూనే ఉంది. కానీ, ఎందుకో ఈ ప్రాజెక్ట్ ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు.మణిరత్నం ఎప్పుడూ కొత్త ప్రయోగాలకు, బలమైన కథాంశాలకు ప్రాధాన్యత ఇస్తారు. ఆయన విజయ్ సేతుపతి నటనకు ముగ్ధులై, ఆయనతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని, అలాగే సాయి పల్లవిలోని సహజత్వాన్ని మెచ్చి ఆమెను కథానాయికగా తీసుకోవాలని భావించారని అనేక కథనాలు వచ్చాయి. ముగ్గురి కలయిక ఆలస్యం కావడానికి ప్రధాన కారణం సమయం, కథాంశం. మణిరత్నం ఎప్పుడూ తన కథ, నటీనటుల డేట్‌లు పూర్తిగా సిద్ధమైన తర్వాతే ప్రాజెక్ట్‌ను ప్రకటిస్తారు. విజయ్ సేతుపతి, సాయి పల్లవి ఇద్దరూ వివిధ భాషల్లో అత్యంత బిజీగా ఉన్న తారలు. వీరిద్దరి డేట్‌లు, మణిరత్నంకు అవసరమైనంత కాలం పాటు ఒకేసారి అందుబాటులో ఉండటం కష్టమైంది.నిజానికి, మణిరత్నం ఈ ప్రేమకథను శింబు కోసం రాసినట్లు తెలుస్తోంది. కానీ ఆయన తప్పుకున్న తర్వాత ధృవ్ విక్రమ్ హీరోగా ఈ కథ పట్టాలెక్కనున్నట్లు వార్తలు వచ్చాయి. వివిధ కారణాల వల్ల వారు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడంతో, ఆ కథాంశం చివరికి విజయ్ సేతుపతి వద్దకు చేరి, ఆయన దానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.అయితే, ఇటీవల కమల్ హాసన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'థగ్ లైఫ్' సినిమా ఫలితం తర్వాత కోలీవుడ్ సమీకరణాలు వేగంగా మారాయి. పెద్ద బడ్జెట్ సినిమాలు ఊహించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో, విజయ్ సేతుపతి వంటి నటులు కంటెంట్ బలంగా ఉన్న చిన్న, మధ్యస్థాయి ప్రాజెక్టుల వైపు మొగ్గు చూపుతున్నారు.విజయ్ సేతుపతి ఇప్పటికే మణిరత్నం నిర్మాణ సంస్థతో కలిసి 'చెక్క చివంత' సినిమాలో పనిచేశారు. వారి మధ్య మంచి సంబంధం ఉంది. సాయి పల్లవి అనేక సార్లు మణిరత్నం చిత్రాల్లో నటించే అవకాశం వచ్చిందని, కానీ కొన్ని డేట్స్ సమస్యల వల్ల వదులుకోవాల్సి వచ్చిందని తనే స్వయంగా చెప్పారు. కానీ, ఈ ప్రత్యేక ప్రాజెక్ట్ గురించి ఇప్పటికీ అధికారిక ప్రకటన రాలేదు.ఈ ముగ్గురు అద్భుతమైన కళాకారుల కలయిక కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు కార్యరూపం దాల్చినా, అది తమిళ, తెలుగు చిత్ర పరిశ్రమలో ఒక సంచలనం సృష్టిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. సరైన సమయం, సరైన కథ దొరికితే, మణిరత్నం తప్పకుండా ఈ ముగ్గురిని కలిపి ఒక అద్భుతమైన చిత్రాన్ని అందిస్తారని ఆశించవచ్చు.

# అలా చేసి జీవితంలో తప్పు చేశాను అనిపించింది



అషు రెడ్డి తన జీవితంలో చేసిన రెండు పొరపాట్లలో రామ్ గోపాల్ వర్మతో చేసిన ఇంటర్వ్యూ ఒకటిగా తెలిపింది. ఈ ఇంటర్వ్యూ వల్ల తన కుటుంబానికి కలిగిన ఇబ్బంది పట్ల పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేసింది. అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాత తను కోరుకున్న ఫేమ్, పని ఇది కాదని భావించినట్లు తెలిపింది.నటి అషు రెడ్డి ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో.. దర్శకుడు రామ్ గోపాల్ వర్మతో తాను గతంలో చేసిన ఇంటర్వ్యూల గురించి తన వ్యక్తిగత అభిప్రాయాలను, పశ్చాత్తాపాన్ని వెల్లడించింది. ఆ ఇంటర్వ్యూ తన జీవితంలో చేసిన రెండు పెద్ద పొరపాట్లలో ఒకటిగా ఆమె పేర్కొంది. మరొకటి తన మాజీ ప్రియుడితో సంబంధం అని తెలిపింది. ఆమె రామ్ గోపాల్ వర్మతో రెండుసార్లు ఇంటర్వ్యూలలో పాల్గొనగా, రెండవ ఇంటర్వ్యూ చేసినందుకు మరింత పశ్చాత్తాప పడుతున్నట్లు వెల్లడించింది. ఈ ఇంటర్వ్యూల వల్ల ఎదురైన పరిణామాలు తన కుటుంబ జీవితంపై తీవ్ర ప్రభావం చూపాయని అషు రెడ్డి వివరించింది. ఇంటర్వ్యూ సమయంలో జరిగిన సంఘటనలు, వాటి తదనంతరం తన తల్లిదండ్రులు.. పొరుగువారి నుంచి ఎదురైన ప్రశ్నలు తమ కుటుంబంలో ఒక విధమైన అలజడిని సృష్టించాయని ఆమె తెలిపింది."మీ అమ్మాయి ఇంత చదువుకుని ఇలా ఓపెన్‌గా మాట్లాడుతుందా?" వంటి వ్యాఖ్యలు తమకు బాధ కలిగించాయని పేర్కొంది. ఈ ఇంటర్వ్యూ కంటెంట్ మరింత పాజిటివ్‌గా లేదా సరదా మార్గంలో వెళ్లుంటే బాగుండేదని అషు రెడ్డి అభిప్రాయపడింది. తను చేసిన తప్పుకు వ్యక్తిగతంగా ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నానని, కానీ తన తల్లిదండ్రులకు కలిగిన ఇబ్బంది తనను చాలా బాధ పెట్టిందని చెప్పింది. అమెరికా నుంచి మంచి పని, మంచి గుర్తింపు పొందాలనే ఆశతో తిరిగి వచ్చిన తాను, ఈ తరహా పాపులారిటీని కోరుకోలేదని ఆమె స్పష్టం చేసింది. ఈ సంఘటన తర్వాత తాను జీవితంలో ఏం చేస్తున్నానో అని మొదటిసారి ప్రశ్నించుకున్నానని, భవిష్యత్తులో ఇలాంటివి ఎప్పటికీ చేయకూడదని నిర్ణయించుకున్నానని తెలిపిందిఆర్జీవీతో ఇంటర్వ్యూ అవకాశం ఎలా వచ్చిందనే దానిపై అషు రెడ్డి మాట్లాడుతూ, తాను స్వయంగా కోరలేదని, ఆర్జీవీ టీమ్ నుంచి కాల్ వచ్చినట్లు చెప్పింది. డేంజరస్ చిత్రం ప్రమోషన్ కోసం ఈ కాన్సెప్ట్‌ను ఎంచుకున్నారని, మొదట వేరే నటీమణులను సంప్రదించిన తర్వాత.. ఎవరో రికమెంట్ చేయడంతో తనకు అవకాశం వచ్చిందని వివరించింది. తాను ఇంటర్వ్యూకు వెళ్లినప్పుడు, అది సినిమా ప్రమోషన్, ఒక సరదా టాక్ షో లేదా ఏదైనా ఒక సాధారణ ఇంటర్వ్యూ అవుతుందని భావించానని, కానీ అది పూర్తిగా వేరే దిశలో వెళ్లిందని అషు రెడ్డి తెలిపింది. ఇంటర్వ్యూ తర్వాత రామ్ గోపాల్ వర్మతో తనకు ఎటువంటి సంబంధాలు లేదా ఫోన్ కాల్స్ లేవని ఆమె వెల్లడించింది. ఆయనతో తన వ్యక్తిగత విషయాలను పంచుకోవాల్సిన అవసరం లేదని, ఇది పూర్తిగా వృత్తిపరమైన విషయం అని పేర్కొంది.రామ్ గోపాల్ వర్మకు అరియానా లేదా వర్ష వంటి అనేక ఇతర ఛాయిస్‌లు ఉన్నాయని, తాను మాత్రమే లేనని ఆమె అభిప్రాయపడింది. గతంలో ఆయన పుట్టినరోజు ఇన్విటేషన్ వస్తే కూడా తాను అతిగా ఆలోచించి వెళ్లలేదని , ఇప్పుడు ఆయనకు కాల్ చేయాలంటే ఇబ్బందిగా ఉంది అని ఆమె చెప్పింది. ఏదైనా పని ఉంటేనే ఆయన కాల్ చేస్తారని, అలాగే తను కూడా ఆమె స్పష్టం చేసింది. ఈ సంఘటనలన్నీ తన జీవితంలో ఒక ముఖ్యమైన పాఠాన్ని నేర్పాయని అషు రెడ్డి వెల్లడించింది.

# రీతూ చౌదరి ఎలిమినేషన్



బిగ్ బాస్ సీజన్ 9 చివరి అంకానికి వచ్చేసింది. మరో 15 రోజుల్లో సీజన్ పూర్తికానుంది. ఇక ఇప్పటివరకు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ మంచి టీఆర్పీ సొంతం చేసుకుంది బిగ్ బాస్ షో. ఇక వారాంతం వచ్చిందంటే చాలు కింగ్ నాగార్జున ఎంట్రీ ఇచ్చి హౌస్ మేట్స్ తో గేమ్స్ ఆడించి ఆతర్వాత ఎలిమినేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారు. వారం వారం ఒకొక్కరు హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చేస్తున్నారు. కాగా నిన్నటి ఎపిసోడ్ లో ఊహించని విధంగా రీతూ చౌదరి ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చేసింది. టాప్ 5లో ఉంటుందని అందరూ అనుకున్నారు.. కానీ ఆమె ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చేసింది.బిగ్ బాస్ హౌస్ లోకి ఎంట్రీ ఇచ్చిన దగ్గర నుంచి తన అందం, ఆట, అల్లరితో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది రీతూ చౌదరి. ప్రతివారం ఓటింగ్ లోనూ టాప్ లో దూసుకుపోయింది. బిగ్ బాస్డ్ హౌస్ లో డీమన్ పవన్ తో ప్రేమాయణం సాగించిన రీతూ.. అతనితో రాసుకుపూసుకు తిరుగుతూ బిగ్ బాస్ కు కావాల్సినంత కంటెంట్ ఇచ్చింది. గత కొన్ని వారల నుంచి టాస్క్ ల్లోనూ ఆమె దుమ్మురేపింది. కానీ ఊహించని విధంగా ఎలిమినేట్ అయ్యింది. ఇక రీతూ చౌదరి 13 వారాల పాటు తన గేమ్ అందరిని ఆకట్టుకుంటుంది. రీతూ చౌదరికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే..ఇక 13వ వారం హౌస్ నుంచి ఎలిమినేట్ అయిన రీతూ చౌదరి ఎంత సంపాదించిందో తెలుసా..? రీతూ చౌదరికి బిగ్ బాస్ ద్వారా బాగానే రెమ్యునరేషన్ అందిందని తెలుస్తుంది. వారానికి రూ. 2.50 లక్షల రెమ్యూనరేషన్ అందుకున్నట్లు సమాచారం. దాంతో 13 వారాలకు గానూ మొత్తంగా రూ. 32 లక్షల మేరకు రెమ్యునరేషన్‌గా అందుకుందని టాక్ వినిపిస్తుంది. మొత్తంగా బిగ్ బాస్ విన్నర్ రేంజ్ లో బాగానే సంపాదించిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు

# ఆ రూంలో ఆత్మను చూశాను




తెలుగు సినీప్రియులకు బేబమ్మ గురించి చెప్పక్కర్లేదు. ఉప్పెన సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ అమ్మడు.. ఆ తర్వాత వరుస అవకా శాలు అందుకుంది. కానీ వరుసగా ఫ్లాప్స్ రావడంతో ఈ బ్యూటీ క్రేజ్ తగ్గిపోయింది. ఇప్పుడు తమిళంలో వరుస ఆఫర్స్ అందుకుంటూ అక్కడే బిజీగా ఉంటుంది కృతి శెట్టి.తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచ యం అక్కర్లేని పేరు కృతి శెట్టి. ఉప్పెన సినిమాతో తెలుగు తెరకు పరిచ యమైన ఈ అమ్మడు.. ఇప్పుడు తమిళంలో వరుస సినిమాలతో బిజీగా ఉంటుంది. శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు చిత్రాలతో హిట్స్ అందు కుంది కృతి శెట్టి. తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు కృతి శెట్టి. ఉప్పెన సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ అమ్మడు.. ఇప్పుడు తమిళంలో వరుస సినిమాలతో బిజీగా ఉంటుంది. శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు చిత్రాలతో హిట్స్ అందుకుంది కృతి శెట్టి.కానీ ఆ తర్వాత ఈ బ్యూటీ నటించిన సినిమాలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. దీంతో తెలుగులో ఆమెకు అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం తమిళంలో అవకాశాలు అందుకుంటుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తనకు జరిగిన వింత అనుభవం గురించి బయటపెట్టింది బేబమ్మ. కానీ ఆ తర్వాత ఈ బ్యూటీ నటించిన సినిమాలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. దీంతో తెలుగులో ఆమెకు అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం తమిళంలో అవకాశాలు అందుకుంటుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తనకు జరిగిన వింత అనుభవం గురించి బయటపెట్టింది బేబమ్మ.తన తల్లితో కలిసి హొటల్ గదిలో ఉన్నప్పుడు ఓ ఆత్మ లాంటి రూపం తనకు కనిపించిందని.. లైట్ వేయగానే కనిపించలేదని తెలిపింది. తర్వాత ఏం జరిగిందనే విషయాన్ని కూడా బయటపెట్టింది. ప్రస్తుతం కృతి శెట్టి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. తన తల్లితో కలిసి హొటల్ గదిలో ఉన్నప్పుడు ఓ ఆత్మ లాంటి రూపం తనకు కనిపించిందని.. లైట్ వేయగానే కనిపించ లేదని తెలిపింది. తర్వాత ఏం జరిగిందనే విషయాన్ని కూడా బయటపెట్టింది. ప్రస్తుతం కృతి శెట్టి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.కృతి మాట్లాడుతూ.. "కార్తీ వా వాతియర్ (అన్నగారు వస్తారు) షూటింగ్ స్టార్ట్ కావడానికి ముందు రోజు రాత్రి మా అమ్మతో కలిసి ఓ హొటల్ గదిలో ఉన్నాను. అప్పుడు అక్కడే ఓ ఆత్మను చూశాను. మేం లైట్ వేయగానే పెద్ద సౌండ్ వచ్చింది. ఆ తర్వాత ఆత్మ కనిపించలేదు" అని తెలిపింది. కృతి మాట్లాడుతూ.. "కార్తీ వా వాతియర్ (అన్నగారు వస్తారు) షూటింగ్ స్టార్ట్ కావడానికి ముందు రోజు రాత్రి మా అమ్మతో కలిసి ఓ హొటల్ గదిలో ఉన్నాను. అప్పుడు అక్కడే ఓ ఆత్మను చూశాను. మేం లైట్ వేయగానే పెద్ద సౌండ్ వచ్చింది. ఆ తర్వాత ఆత్మ కనిపించలేదు" అని తెలిపింది. మరి అది నాకు సాయం చేయడానికి వచ్చిందో లేదా నేను చేస్తున్న ప్రాక్టీస్ వల్ల వచ్చిందో తెలియదు. నాకు ముందు నుంచి ఆత్మలపై నమ్మకం ఉంది. నేను తుళు జాతికి చెందిన అమ్మాయిని. మా పూర్వీకులను దేవతలుగా పూజిస్తాం. వాళ్లు మమ్మల్ని ఎప్పుడు కాపాడుతుంటారు అని చెప్పుకొచ్చింది. మరి అది నాకు సాయం చేయడానికి వచ్చిందో లేదా నేను చేస్తున్న ప్రాక్టీస్ వల్ల వచ్చిందో తెలియదు. నాకు ముందు నుంచి ఆత్మలపై నమ్మకం ఉంది. నేను తుళు జాతికి చెందిన అమ్మాయిని. మా పూర్వీకులను దేవతలుగా పూజిస్తాం. వాళ్లు మమ్మల్ని ఎప్పుడు కాపాడుతుంటారు అని చెప్పుకొచ్చింది.

# పవన్ కళ్యాణ్ నానితో బ్లాక్ బస్టర్ హిట్స్



దక్షిణాదిలో ఇప్పుడిప్పుడే మంచి గుర్తింపు తెచ్చుకుంటున్న హీరోయిన్లలో ప్రియాంక మోహన్ ఒకరు. తెలుగు, తమిళంలో వరుసగా హిట్స్ అందుకుంటుంది. అందం, అభినయంతో వెండితెరపై సందడి చేస్తునన ఈ అమ్మడు పేరు.. ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీలో మారుమోగుతుంది. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన ఓజీ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది.ప్రియాంక అరుళ్ మోహనన్.. ఇప్పుడిప్పుడే దక్షిణాదిలో రాణిస్తున్న హీరోయిన్. తెలుగు, తమిళం, కన్నడ భాషలలో వరుస సినిమాల్లో నటిస్తుంది. ప్రియాంక.. నవంబర్ 20, 1995న బెంగళూరులో జన్మించింది. ఆమె తండ్రి అరుళ్ మోహన్ తమిళనాడులో వ్యాపారవేత్త. ప్రియాంక అరుళ్ మోహనన్.. ఇప్పుడిప్పుడే దక్షిణాదిలో రాణిస్తున్న హీరోయిన్. తెలుగు, తమిళం, కన్నడ భాషలలో వరుస సినిమాల్లో నటిస్తుంది. ప్రియాంక.. నవంబర్ 20, 1995న బెంగళూరులో జన్మించింది. ఆమె తండ్రి అరుళ్ మోహన్ తమిళనాడులో వ్యాపారవేత్త. ప్రియాంక 2019లో కన్నడ సినిమా సంకలనం ఓంధ్ కథే హెల్లాలో అధితి పాత్రలో నటించింది. అదే ఏడాది న్యాచురల్ స్టార్ నాని సరసన గ్యాంగ్ లీడర్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ మూవీతో తెలుగులో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ప్రియాంక 2019లో కన్నడ సినిమా సంకలనం ఓంధ్ కథే హెల్లాలో అధితి పాత్రలో నటించింది. అదే ఏడాది న్యాచురల్ స్టార్ నాని సరసన గ్యాంగ్ లీడర్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ మూవీతో తెలుగులో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ.ఆ తర్వాత శివకార్తికేయన్ సరసన ఆమె నటించిన తొలి తమిళ సినిమా డాక్టర్ (2021) ఆమెకు మరింత గుర్తింపు తెచ్చిపెట్టింది. డాన్, ఈథర్కుం తునింధవన్, శ్రీకరం వంటి చిత్రాల్లో నటించింది. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన ఓజీ మూవీతో తెలుగులో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత శివకార్తికేయన్ సరసన ఆమె నటించిన తొలి తమిళ సినిమా డాక్టర్ (2021) ఆమెకు మరింత గుర్తింపు తెచ్చిపెట్టింది. డాన్, ఈథర్కుం తునింధవన్, శ్రీకరం వంటి చిత్రాల్లో నటించింది.యోగా, వ్యాయమం, డైట్ విషయంలో చాలా నిబద్ధతగా ఉంటుంది. ప్రియాంక తెలుగు, కన్నడ, తమిళ భాషలు సులభంగా మాట్లాడుతుందిప్రియాంక వద్ద ఆడి క్యూ 3, టయోటా, ఇన్నోవా క్రిస్టా వంటి లగ్జరీ కార్లు ఉన్నాయి. ఆమె ఫిట్నెస్ విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకుంటుంది. యోగా, వ్యాయమం, డైట్ విషయంలో చాలా నిబద్ధతగా ఉంటుంది. ప్రియాంక తెలుగు, కన్నడ, తమిళ భాషలు సులభంగా మాట్లాడుతుంది

# ఫస్ట్ సినిమా రిలీజ్ అవ్వకముందే ఆ హీరో నా అప్పులన్నీ తీర్చేశారు



దర్శకుడు వేణు ఊడుగుల నీది నాది ఒకే కథ చిత్రం వెనుక ఉన్న భావోద్వేగ, సవాళ్లతో కూడిన ప్రయాణాన్ని ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఈ కథను నారా రోహిత్ కోసం మొదట అనుకున్నట్లు, తర్వాత శ్రీ విష్ణు దీన్ని ఒక సినిమాగా రూపొందించాలని నిర్ణయించుకున్నారని ఆయన తెలిపారు. శ్రీ విష్ణు కథను నమ్మి.. ఒక సంవత్సరం పాటు నిర్మాతలను వెతికే క్రమంలో వేణు ఊడుగులకు ఆర్థికంగా అండగా నిలిచారట. ప్రతి నెల జీతం రూపంలో, మెయింటెనెన్స్ కోసం రూ. 30,000 నుంచి 50,000 వరకు ఇచ్చేవారు. అంతేకాకుండా వేణుకు ఉన్న చిన్నపాటి ఆర్థిక ఇబ్బందులను గమనించిన శ్రీ విష్ణు, ఒక రోజు అడిగి మరుసటి రోజు ఉదయాన్నే దాదాపు రూ. 3.5 నుంచి 4 లక్షల వరకు ఉన్న అప్పులన్నీ తీర్చేశారని, ఒకసారి బంగారు గొలుసు కూడా ఇచ్చారని వేణు గుర్తు చేసుకున్నారు.శ్రీ విష్ణు కారణంగానే టెస్టారోసా వంటి కేఫ్‌లలో కూర్చుని కథా చర్చలు జరిపేవాడ్ని. నిర్మాతలను వెతికే ప్రయత్నంలో, ఒక నిర్మాత దాదాపు మూడు నెలల పాటు ఆశలు కల్పించి, చివరికి కథ నచ్చలేదని, సినిమా చేయలేనని చెప్పడంతో తీవ్ర నిరాశ ఎదురైంది. నారా రోహిత్ ఆ నిర్మాతతో నేరుగా మాట్లాడి, నిర్ణయం చెప్పమని అడిగారు. అప్పుడు ఆ నిర్మాత.. కథను ఒక ప్రముఖ కమర్షియల్ రైటర్‌కు చెప్పాలని సూచించారు. వేణు ఆ రచయితను కలుసుకుని నీది నాది ఒకే కథ చెప్పగా, ఆ రచయిత "కథ బాగుంది, ఇది నవలకి పనికొస్తుంది కానీ సినిమాకు పనికిరాదు. నీ కెరీర్‌కు కూడా మంచిది కాదు" అని రిజెక్ట్ చేశారు.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com